
# సులభతరం చేయబడిన సందేశ కార్యం

- ఒక చక్కని సమాచారాత్మక పుస్తకం
- ఒక సంక్షిప్త సందేశ పరిచయం



తెలుగు అనువాదం
ఎం.డి
అఖిల్ అలి

మౌలానా వహీదుద్దీన్ ఖాన్

# సులభతరం
# చేయబడిన
# సందేశకార్యం

- ఒక చక్కని సమాచారాత్మక చిరు పుస్తకం
- ఒక సంక్షిప్త సందేశ పరిచయం

-మౌలానా వహీదుద్దీన్ ఖాన్

అనువాదం: ఎం.డి. ఆఖిల్ అలి

# DAWAH MADE SIMPLE

(Telugu)

# సులభతరం చేయబడిన సందేశ కార్యం

Telugu Translation by
**Mohammad Akhil Ali**
Contact:98488 20154
Mail:infoakhil1970@gmail.com

No prior permission is required from the publisher for translation of this book and publication of its translation into any language

**First Edition: 2022**

**Goodword Books**
1, Nizamuddin West Market
New Delhi - 110 013
email : info@goodwordbooks.com
printed in india

Published by :
**Goodword Books**
Hyder Manzil, G. Floor,
H.No. 12-2-717/1/31/8,
Sapthagiri Colony,
Pillar No. 84, Mehadipatnam,
Hyderabad - 500028
Ph : +91-7032641415, 9246294664
E-mail : hyd.goodword@gmail.com
**Contact : 9394003049, 9573522690**
see our complete catalogue at
Wed : www.goodwordbooks.com

# విషయ సూచిక


01. ఒక ముస్లిం స్థితి.....................................................01

02. సందేశ కార్యం అంటే ఏమిటి?...............................04

03. సందేశ కార్యం (దావా) లక్ష్యం................................06

04. సందేశ, సామాజిక కార్యాలకు మధ్యనున్న బేధం........09

05. సందేశ కార్యానికి కావలసిన కనీస అవసరాలు..........11

06. ఎత్తైన ప్రదేశ వాసులు (సందేశ దాతలు)....................13

07. దైవవిధేయత చూపటం-దేవునికి సహాయపడటం........15

08. ఒక గొప్ప సత్కారం................................................18

09. ఒక మహోన్నతమైన బాధ్యత....................................21

10. సమస్యలను ప్రక్కన పెట్టి, అవకాశాలను వాడుకోవాలి24

11. విశ్వవ్యాప్త సందేశ లక్ష్యం.........................................27

12. ముఫ్తీ (పరితుని) పాత్ర.............................................28

13. దైవిక రక్షణ...........................................................30

14. ఋషీశ్వరుని అనుయాయుల బాధ్యత......................33

15. మూడంచెల సందేశ కార్యం......................................34

16. మధ్యస్త సమాజం.....................................................37
17. సందేశం మరియు ప్రక్షాళణ.......................................38
18. సందేశకార్య నిర్వహణకు గల నిబంధనలు.................40
19. సందేశం మరియు సహనం.........................................42
20. అంతర్జాతీయ ఉధ్యమం...........................................44
21. ఋషీశ్వరుడైన ముహమ్మద్ వారి అనుచరుల హోదా....46
22. ఇఖ్వాన్ (సోదరుల) పాత్ర..........................................48
23. భారత దేశంలో సందేశ పరిశ్రమ.................................50
24. సాహిత్య, ఆధునిక సమాచార వ్యవస్థతో సందేశకార్యం..51
25. ఖురాన్ - ఒక సందేశ గ్రంథం....................................53
26. సందేశం మరియు ప్రార్ధన...........................................56
27. సందేశం కోసం వలస పోవటం..................................58
28. సరిక్రొత్త సందేశ అవకాశం.........................................60
29. సత్యాన్ని కప్పిపుచ్చటం..............................................61
30. ప్రార్ధనలు.....................................................................63

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన సర్వేశ్వరుని పేరుతో

# ఒక ముస్లిం స్థితి

వాస్తవం ఏమిటంటే, ఒక ముస్లిం ఈ ప్రపంచాన్నంతటికీ దైవ సందేశదాత స్థితిని కలిగి ఉండి, సర్వ ముస్లిమేతర జాతులు ఇతనికి సందేశ గ్రహీతల స్థాయిని కలిగి ఉన్నారు. అంటే ముస్లింలు అంతిమ దైవగ్రంథమైన ఖురాన్‌కి వారసులుగా దేవునిచే నియమించబడ్డారు. కాబట్టి ముస్లింలు సర్వ మానవులకు ఈ గ్రంథ ప్రబోధనలను అందించే బాధ్యతను కలిగి ఉన్నారు. అప్పుడే వారు ఇహ-పరాలలో సాఫల్యం పొందుతారు.

ఇది సాధారణమైన విషయం కాదు. ఇది ఎంతో సున్నితమైన దైవ నిర్ణయ బాధ్యత. ముస్లింలు ఈ బాధ్యతను నిర్వర్తించాలంటే, ఏ విషయాలైతే దీనికి అవసరమో వాటిని గుర్తించి, వాటిని సంపూర్ణంగా ఉపయోగించుకోవాలి.

ఇది ఒక ప్రణాళికా బద్ధమైన (మిషనరీ) బాధ్యత. దీనిని నిర్వర్తించాలంటే ప్రణాళికాయుతమైన లక్షణాలు కలిగి ఉండాలి. మాతృత్వం తెలియకుండా తల్లిపాత్ర పోషిచటం ఎంత అసంభవమో, అలాగే ప్రణాళికాయుతమైన లక్షణాలు (మిషనరీ క్యారెక్టర్స్) తెలియకుండా సందేశ కార్యక్రమాన్ని నిర్వర్తించటం కూడా అంతే అసంభవం.

ఖురాన్ వాక్యాలను అనుసరించి, ఈ సందేశ కార్యక్రమం అనేది నీతీ, నిబద్ధతతో ప్రారంభించవలసిన కార్యక్రమం. ఎందుకంటే ఈ సుగుణాలే వాస్తవానికి ఒక సందేశ గ్రహీతను ప్రభావితం చేసే ఏకైక సాధనం. ఒక సందేశదాత తన హృదయంలో సందేశ గ్రహీత విషయంలో కేవలం సకారాత్మక (positive) భావాలు మాత్రమే కలిగిఉండాలి తప్ప ఎట్టిపరిస్థితులలో కూడా నకరాత్మక(negative) భావలు కలిగిఉండకూడదు. అప్పుడే వారి శ్రేయస్సును ఏకపక్షంగా కోరుకోవటం అవుతుంది. ఈవిధమైన ఏకపక్ష శ్రేయోభిలాషత లేకుండా ఒక సందేశదాత తన బాధ్యతను ఏమాత్రం కూడా నిర్వర్తించజాలడు.

ఒక వ్యక్తి మరొక వ్యక్తితో, ఒక వర్గం మరొక వర్గంతో చేదు అనుభవాలను ఎల్లప్పుడూ ఎదుర్కొంటూనే ఉంటుంది. ఇది ఈ ప్రస్తుత ప్రపంచంలో జరుగుతున్న ఒక తిరుగులేని యధార్థం. ఎందుకుంటే ఈ పోకడ సృష్టి నైజంలోనే ఉంది కాబట్టి. ఈ నైజాన్ని ఎవ్వరు కూడా మార్చజాలరు. అయితే ఇటువంటి సందర్భంలో ఆ వ్యక్తి మాత్రమే ఒక సందేశ గ్రహీత(మద్ఉ)ను ఏక పక్షంగా ప్రేమించగలడు, ఏ వక్తి అయితే ఈ ఏకపక్ష పాత్రా సిద్ధాంతాన్ని స్వీకరించాడో. ఇంకా ఈ సందేశదాత (దాఅయి) ప్రజల విషయంలో తాను

స్వీకరించిన ఏకపక్ష పాత్రా సిద్ధాంతానికి అనుగుణంగానే ప్రవర్తించాలి తప్ప ఇతరుల మాదిరిగా ప్రర్తించకూడదు. అంతేకాకుండా అతడు సంపూర్ణంగా స్వాభావికమైన ప్రతిస్పందనకు దూరంగా ఉండాలి.

ముస్లింలు సందేశదాతల పాత్రను కలిగిఉన్నారు. ఈ కోణంలో చూసినట్లైతే వారు, నిరశన ప్రదర్శనలుగాని, హర్తాళ్ళుగాని చేసేటువంటి కార్యక్రమాలను నిర్వహించకూడదు. దైవచట్టం(షరియత్)లో ఈవిధమైన నిరశన ప్రదర్శనలకు పోరాటాలకు తావులేదు. ఎందుకంటే, ఏ వర్గానికి వ్యతిరేకంగానైతే ముస్లింలు ఈ నిరశన ప్రదర్శనలు పోరాటాలు చేస్తున్నారో, ఆ వర్గం వారు వాస్తవానికి ఈ ముస్లింలకు సందేశ గ్రహీతల (మద్‌ఉ) స్థానాన్ని కలిగిఉన్నారు కాబట్టి. అలాగే మద్‌ఉ (సందేశ గ్రహీతల) స్థానాన్ని కలిగి ఉన్న ఈ ముస్లిమేతర వర్గాలను ఎట్టిపరిస్థితులలో కూడా తమ శతృ వర్గాలుగా పరిగణించకూడదు. అలాగే అన్ని జాతుల వారితో కూడా హృదయపూర్వకమైన ప్రేమానురాగాల సంబంధాలను ఎలాగైనా సరే కొనసాగించగలగాలి. ఇటువంటి సత్సంబంధాల వాతావరణంలోనే సందేశకార్య లక్ష్యం నిర్వర్తించబడుతుంది. ఎక్కడైతే ఈవిధమైన హృదయపూర్వక సత్సంబంధాల వాతావరణం ముస్లింల మరియు ముస్లిమేతరుల మధ్య ఉండదో, అక్కడ ఈ సందేశకార్యం అసాధ్యం.

ఈ సందర్భంగా ఖురాన్ గ్రంథం చెప్పే విషయం ఏమిటంటే-

> **"అవిశ్వాసుల, వంచకుల మాట వినకు. వారు పెట్టే వేధింపులను లెక్కచేయకు. అల్లాహ్‌నే నమ్ముకో. కార్యసాధకునిగా ఒక్క అల్లాహ్‌యే చాలు". -33:48**

ఈ ఖురాన్ వాక్యం ప్రకారం మనకు తెలుస్తున్న విషయం ఏమిటంటే, ఒక విశ్వాసి తన అవసరాలను తీర్చమని కేవలం దేవునితోనే అడగాలి, ఆయనను మాత్రమే ప్రార్థించాలి. ఈ నిరశన ప్రదర్శనల, పోరాటాల విధానాన్ని విడిచిపెట్టేయ్యాలి అని. అందుకే ప్రతి ప్రవక్త కూడా తన జాతివారితో ఈ విధంగా చెప్పటం జరిగింది.

> **"నేను ఈ పనికిగాను మీ నుండి ఏ ప్రతిఫలాన్నీ ఆశించటం లేదు. నా ప్రతిఫలమైతే కేవలం సర్వలోకాలకు ప్రభువైన అల్లాహ్‌తోనే లభిస్తుంది". -26:180**

దీనిని బట్టి మనకు తెలుస్తున్న విషయం ఏమిటంటే, హక్కుల పోరాట ఉధ్యమాలు, నిరశన ప్రదర్శనలు అనేవి ప్రవక్తల ఆచారవ్యవహారాలకు పూర్తి విరుద్ధమైన పనులు అనేది.

## సందేశ కార్యం అంటే ఏమిటి?

ఖురాన్‌గ్రంథం ప్రకారం సందేశ కార్యం అంటే "దేవుని వైపునకు పిలవటం" అని అర్థం. దీనికి గల మరోక అర్థం ఏమిటంటే, ప్రజలను వారి సృష్టికర్త మరియు ఉపాధిప్రదాత అయిన దేవునితో సంబంధాన్ని కలపటం అని. దైవం వైపునకు పిలవటం అంటే, "ఓ ప్రజలారా! మీరు దేవునిపై సంపూర్ణ విశ్వాసులుగా మారటమే ఈ భూమిపై మీ జీవితానికి సరైన విధానం" అని చెప్పటమే.

అలాగే దైవం వైపునకు పిలవటం అంటే, ఒక మనిషిని “స్వయం కల్పిత జీవన విధానాల”వలన సంభవించే చెడుపరిణామాల గురించి హెచ్చరించటం మరియు “దైవ నిర్దేశిత జీవన విధానం” వైపునకు ఆహ్వానించటం. ఈ రెండు రకాల జీవన విధానాల వలన సంభవించే పరిణామాలకు సంబంధించిన సంపూర్ణమైన మరియు అధికారికమైన సమాచారం మనకు ఖురాన్ గ్రంథంలో లభిస్తుంది. దైవం వైపునకు పిలవటం అనేది పరలోకానికి సంబంధించిన విషయమే తప్ప దీనికి జాతియ, సామాజిక, ఆర్థిక రంగాలతో ఏమాత్రం సంబంధంలేదు. ఇది దైవం వైపునకు పిలిచే ఒక ఉధ్యమం(campaign) మాత్రమే. ఇది ఆధ్యాత్మిక మరియు ధార్మికపరమైన ఒరవడి(idiom) తో ప్రారంభమై అదే ఒరవడి/శైలితో జీవితాంతం కొనసాగుతుంది.

దైవం వైపునకు ఆహ్వానించే ఈ ఉధ్యమం మానవులు నిర్వర్తించవలసిన దేవునిచే నిర్దేశించబడిన ఒక బాధ్యతాయుతమైన లక్ష్యం. ఈ బాధ్యతను ఆధ్యాత్మికమైన మార్గంలోనే నిర్వర్తించాలి. ఒకవేళ ఈ పనిని ఆధ్యాత్మిక మార్గంలో కాకుండా, మరేఇతర మార్గాలలో గనుక నిర్వర్తించినట్లైతే, అది ఎట్టి పరిస్థితులలో కూడా సమంజసమైన కార్యం కాజాలదు. బహుశా అది దైవం పేరుతో నిర్వర్తించినా సరే.

ఈ సందేశ కార్యం అనేది రాజకీయ మరియు జాతీయ సమస్యలపై తన ఏకాగ్రతను కేంద్రీకరించే విషయం ఎంతమాత్రం కాదు. ఇది ప్రజలను దేవునితో కలిపే, సరైన ఏకాగ్రతతో నిర్వర్తించే సాటిలేని ఒక లక్ష్యం.

ప్రాథమికంగా దీని లక్ష్యం ఏమిటంటే మనిషిని దేవుని సృష్టి ప్రణాళికతో పరిచయం చేయటమే. ఇంకా దేవునికీ మనిషికి మధ్య ఉన్న సంబంధం, అలాగే భవిష్యత్తులో దేవుడు మనిషితో ఏవిధంగా ప్రవర్తించబోతున్నాడు అనే ప్రధానమైన విషయాల అవగాహన కల్పించాలి. ఒకవిధంగా చెప్పాలంటే, మనిషిని దేవునితో పరిచయం చేయటమే. అంటే మనిషి తన నిద్రమత్తు నుండి మేల్కొని, దైవ దాస్యం వైపునకు మరలేలా చేయటమే.

ఈ సందేశ కార్యం (దావా) అనేది మనిషిలో తన ప్రభువుతో ప్రత్యక్ష సంబంధాన్ని ఏర్పర్చుకునే సామర్ధ్యాన్ని కలిగిస్తుంది. తద్వారా అతడు ఆధ్యాత్మిక స్థాయిలో తన ప్రభువు నుండి దీవెనలను అందుకోగలడు. ఇంకా అతని హృదయం మరియు మనస్సు కూడా దేవుని వెలుగుతో ప్రకాశింపబడతాయి. ఇంకా అతని మొత్తం ఉనికి కూడా దేవుని దీవెనలు అనే నీటితో పరిశుభ్రపరచబడుతుంది.

## 3. సందేశ కార్య (దావా) లక్ష్యం

ప్రజలను దైవం వైపునకు పిలవటం అంటే, వారిని నిద్రావస్త నుండి మేల్కొల్పటం, మార్గం తప్పిన వారిని సన్మార్గంపై నిలపటం, వారి అంతరాత్మలను మేల్కొల్పటం. తద్వారా ఈ బ్రహ్మాండమైన సృష్టిలో ఉన్న దేవుని నిదర్శనాలను వీక్షించి, వారు తమ సృష్టికర్తను గుర్తించగలరు. ఇంకా మానవుడు ఈ ప్రపంచంలో జీవిస్తున్నప్పటికీ పరలోకాన్ని ఆక్రమించుకునే

వానిగా మారాలి. దానికిగాను అతడు మహోన్నతమైన ఈ ప్రపంచాన్ని చూసి, దేవుని మహోన్నతను గ్రహించాలి. అప్పుడు దేవుని అనుగ్రహాలను ఈ లోకం నుండే పొందటం ప్రారంభిస్తాడు. ఈ లోకంలో ఎన్ని నరక యాతనలు అనుభ-విస్తున్నప్పటికీ ఆ యాతనలు ఏమాత్రం ప్రభావం చూపవు.

ఈ సందేశ కార్య లక్ష్యం ఏమిటంటే, మనిషి దేవుణ్ణి గుర్తించాలి. దేవుని అపారమైన శక్తి ముందు తన శక్తి ఏమాత్రం కూడా నిలువజాలదు అని కూడా గ్రహించాలి. ఇంకా అతడు దేవుణ్ణి “చూడాలి”. ఎలాగంటే, తనకూ మరియు దేవునికీ మధ్యనున్న తెర తొలగిపోయింది అన్నట్లు. ఇంకా అతడు ఎప్పుడైతే దేవుణ్ణి ప్రత్యక్షంగా ఎదుర్కోనున్నాడో ఆరోజు రాకమునుపే ఈ లోకంలోనే ఆ దేవుణ్ణి పరోక్షంగా ఎదుర్కోవాలి. అప్పుడు పరలోక వాస్తవాలను ఈ ప్రాకృతిక ప్రపంచంలోనే అందమైన దృశ్యాల రూపంలో చూడగలడు. ఇదే నిజమైన సందేశ కార్య (దావా) లక్ష్యం, ఎప్పుడైతే ఒక సందేశదాత ఈ విధమైన వ్యక్తులను తయారుచేసుకుంటూ పోతాడో అప్పుడే అతడు ఒక సందేశదాతగా విజయం సాధించినట్లు. ఖురాన్ గ్రంథం ప్రకారం, దేవుడు మనిషిని ఎంతో ఉన్నతంగా పుట్టించాడు. తిరిగి అతనిని నీచాతినీచమైన స్థితికి చేర్చేసాడు. అయితే ఈ దైవ సందేశ కార్యం ద్వారా ప్రతివ్యక్తిని అతని ప్రారంభపు స్థితికి చేర్చి మరోకసారి ఆ స్వర్గాన్ని పొంది, దేవుని రక్షణలో శరణు పొందేలా సహాయం చేయటమే సందేశకార్య (దావా) పద్ధతి.

దేవునితో దూరంగా ఉన్న వ్యక్తిని ఒక ఉదాహరణతో పోల్చవచ్చు. అదేమిటంటే, మనం ఒక చేపను నీళ్ళలో నుండి తీసివేసి ఒక బహిరంగ

ప్రదేశములో పడవేసినట్లైతే ఆ చేప తన ధర్మాన్ని కోల్పోయి చనిపోతుంది. అయితే దానిని రక్షించాలంటే కేవలం తిరిగి నీటిలో వదిలివేయటమే. అచ్చం ఇదే విధంగా మనిషి కూడా స్వర్గంలో ఉండవలసిన జీవి. ఈ సందర్భంగా అతడు ఒక మార్గదర్శకత్వాన్ని చాలా తీవ్రంగా కోరుకుంటున్నాడు. ఇంకా అనేక సార్లు ఈ ప్రాపంచిక విజయాలవైపునకు ఎగబాకుతున్నాడు. బహుశా ఇవే నాకు విజయాన్ని ఇస్తాయా అన్నట్లు. కాని దానిని పొందకుండానే ఈ లోకం నుండి వెళ్ళిపోతున్నాడు.

ఈ సందర్భంగా ఒక సందేశదాత చేయవలసిన పని ఏమిటంటే, ఏ ఆదర్శం కోసమైతే మనిషి తపిస్తున్నాడో, ఆ ఆదర్శం (మార్గదర్శకత్వం) అనేది దేవుడు మరియు ఆ స్వర్గలోకం మాత్రమే అని ప్రజలకు చెప్పగలగాలి. అప్పుడే తన బాధ్యతను నిర్వర్తించినట్లు. కేవలం దేవుడు మాత్రమే తనకు ఆదర్శం కాగలడు అలాగే దేవుణ్ణి తెలుసుకుంటేనే అది దొరుకుతుంది. అలాగే ఆ స్వర్గాన్ని పొందిన తరువాతనే అతడు దేవుని అనుగ్రహాలను పొందగలడు, ఏ అనుగ్రహాలనైతే ప్రపంచంలో పొందటానికి తీవ్ర కృషి చేసాడో. ఇటువంటి పరిస్థితులలో ఒక దాయికు ప్రతి వ్యక్తి కూడా ఒక లక్ష్యం అయిఉన్నాడు. కాబట్టి ప్రతీ వ్యక్తి వద్దకు కూడా అతడు చేరాలి. చేరి అతని కళ్ళపై కమ్ముకొని ఉన్న పరదాలను తొలగించాలి. ఒకవేళ ఈ ప్రపంచంలో ఏడు వందల కోట్ల మంది ప్రజలు ఉన్నట్లైతే అప్పుడు ఈ దాయీ సరిగ్గా అదే సంఖ్యను తన లక్ష్యంగా చేసుకోవాలి. వారందరు కూడా ఆ స్వర్గాన్ని పొందాలనే భావంతో తీవ్రకృషి చేయాలి. ఈవిధంగా మానవులకు మార్గం చూపేవాడినే సందేశదాత అంటారు. ఇంకా ఈ దాయీ మానవాళికి చీకటిలో దీపం వంటివాడు.

## 4. సందేశ కార్యానికి, సామాజిక కార్యానికి మధ్యనున్న బేధం

ఈ సందేశ కార్యం అనేది సామాజిక కార్యానికి పూర్తిగా భిన్నమైన కార్యం. ఈ రెండు కార్యాలు కూడా తమతమ పరిధిలో ఆవశ్యకతలను (importance) కలిగి ఉన్నాయి. సామాజిక కార్యం అనేది ఈ ప్రస్తుత ప్రాపంచిక అవసరాలకు సంబంధించినది అయితే, సందేశ కార్యం అనేది ఒక వ్యక్తికి పరలోకాన్ని సంపాదించి పెట్టేది. ఈ ప్రస్తుత కాలంలో కేవలం కొంత మంది ముస్లింలు మాత్రమే ఈ సందేశకార్యాన్ని నిర్వర్తిస్తున్నారు. చాలా దేశాలలో ముస్లింలు ఈ సందేశకార్యానికి బదులు, సామాజిక కార్యాలను భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. ఉదాహరణకు: విధ్యా, ఆర్థిక, సామాజిక రంగంలో, శరణార్థ శిభిరాలలో. ఇలా మొదలైన సామాజిక సమస్యలను పరిష్కరించే పనులలో నిమగ్నమై ఉన్నారు.

ఈవిధమైన కార్యాలు సామాజిక సేవా కార్యక్రమాలుగా పిలవబడతాయి. వీటిని అన్ని వర్గాలవారు, అన్ని ప్రాంతాలవారు, అన్ని కాలాల్లో కూడా చాలా భారీ ఎత్తునే నిర్వర్తిస్తారు. ఎప్పుడైతే ఒక వర్గం అధిక సంఖ్యలో ఉంటుందో, అప్పుడు ఆ వర్గంలో ఉన్న వ్యక్తుల మదిలో ‘‘జాతీయ గుర్తింపు’’(national honour)ను పొందాలనే తపన సహజంగానే ఉత్పన్నమౌతుంది. తమ వర్గం బలంగా ఉండి, అన్ని విధాల అభివృద్ధిని సాధించి, ప్రపంచంలోనే ఒక గొప్ప సమూహంగా ఎదిగి, తమ జాతీయ-సాంస్కృతిక గుర్తింపు రక్షింపబడాలని కోరుకుంటుంది. ప్రతి వర్గంలో కూడా ఇటువంటి వ్యక్తులు పరంపరగా జన్మిస్తూనే ఉంటారు. వారు తమ వర్గపు శ్రేయోభిలాషులుగా ఉంటారు.

ఇంకా కొందరైతే తమ ప్రభావాన్ని, పలుకుబడిని ప్రజల నుండి పొందటానికి గాను ఇటువంటి సేవా కార్యక్రమాలలో పాల్గొంటుంటారు. తద్వారా వారు ప్రచార ప్రసార సాధనాలలో తన స్థానాన్ని సంపాదించుకుంటారు. అప్పుడు మీడియా కూడా వారిని అందమైన పదాలతో కొనియాడటం జరుగుతుంది.

కాని ఖురాన్ మరియు హదీసు గ్రంథాల ప్రకారంగానైతే ఇటువంటి సామాజిక కార్యక్రమాలకు ఎటువంటి ప్రాధాన్యత కూడా తీర్పుదినాన పరలోకంలో లభించదు. కేవలం రెండేరెండు విషయాలు ఆ తీర్పుదినాన పనికి వస్తాయి. అవి ఏమిటంటే- నిశ్చేష్టత మరియు సందేశ కార్యం (దావత్) ఇక్కడ నిశ్చేష్టత అంటే, దేవుని శక్తిసామర్ధ్యాల ముందు తన శక్తిసామర్ధ్యాలు ఏమీకావు అని అంగీకరించటం. దేవుని దృష్టిలో అత్యంత విలువైన విషయం ఏమిటంటే, తన దాసుని నిశ్చేష్టత. ఇది దాసుని అంతరాత్మ ఘోష. అంతేగాని ఏవో కొన్ని పదాలు వల్లించటం మాత్రం కాదు.

ఇంకా సందేశకార్యం (దావా) అంటే, ప్రజలపై సాక్షులుగా ఉండటం అని అర్థం. ఇదే సందేశ కార్యాన్ని ప్రతి దైవ ప్రవక్త కూడా ప్రతి కాలంలోనూ, ప్రతి జాతిలోనూ నిర్వహించారు. ఈ సందేశ కార్యం ప్రతి సమయంలోనూ, ప్రతి చోటా నిర్వహించాలి. ఈ పని నిరంతరంగా ఏమాత్రం కూడా ఆగకుండా జరగాలి. వాస్తవం ఏమిటంటే, ఏ వ్యక్తి విశ్వాసంలోనైతే తన ప్రభువు పట్ల విధేయత, నిశ్చేష్టత అనేవి జనించవో, అప్పుడు ఆ విశ్వాసం చెల్లుబాటు కాదు. అలాగే ఎవరైతే ఈ సందేశ కార్యాన్ని నిర్వర్తించరో వారి విశ్వాసం కూడా అనుమానాస్పదమైనదే.

## 5. సందేశ కార్యానికి కావలసిన కనీస అవశరాలు

సందేశకార్యం అనేది దైవ విశ్వాసులకు తప్పకుండా నిర్వర్తించవలసిన బాధ్యత(obligatory duty). దైవ సందేశం అంటే ఏమిటో తెలియని ప్రజలకు ఈ సందేశాన్ని అందించటమే దావా అంటే అర్థం. ఇక్కడ మనం గుర్తించవలసిన విషయం ఏమిటంటే, ఎక్కడైతే ఒక ముస్లిం లేక దాయీ తన సందేశ కార్యాన్ని కేవలం ముస్లింలలోనే నిర్వర్తిసున్నాడో, అప్పుడు అది సందేశకార్యం (దావా పని) అనిపించుకోదు. కేవలం అది ఆత్మప్రక్షాళనా కార్యం మాత్రమే అవుతుంది. ఇది దావా కార్యం కానప్పటికీ దైవ కార్యమే అవుతుంది. సందేశకార్యంలోనైతే మనం లక్ష్యరహితంగా జీవితం గడుపుతున్న ప్రజలను దేవుని సృష్టి ప్రణాళిక గురించి పరిచయం చేస్తాము.

ఇక్కడ మనకు ఒక సందేహం రావచ్చు. అదేమిటంటే, ఏవిధంగా మనం ముస్లిమేతరులకు ఈ దైవ సందేశాన్ని ఇవ్వగలం? అని. ఎవరైతే ఆత్మ ప్రక్షాళనా (ఇస్లాహ్) కార్యక్రమాన్ని నిర్వర్తిస్తున్నారో, వారికి కావలసిన వారు మసీదులలో, మదరసాలలో, ముస్లింలు నిర్వహించే అనేక కార్యక్రమాలలో దొరుకుతారు. కాని ఎవరైతే (దావా) దైవసందేశాన్ని ప్రజలకు అందజేయాలని అభిలషిస్తారో వారికి ఈ మసీదులలోగాని, మదరసాలలోగాని, ముస్లింలు నిర్వహించే ఇతరత్రా కార్యక్రమాలలోగాని దొరకరు. కాని వారి చుట్టుప్రక్కల ఉన్న ప్రజలే వారి కార్యాచరణకు సాధనాలు. ఒక సందేశదాత తనకు ఎక్కడైతే అనువుగా ఉంటుందో అక్కడే తన సందేశకార్యాన్ని నిర్వర్తించాలి. ఒకవేళ తనకు మరింత అవకాశం ఉంటే ముస్లిమేతర సమూహాలలో వెళ్ళి ఈ

కార్యక్రమాన్ని నిర్వర్తించాలి.

కాని ఇది అంత సులువైన విషయం కాదు. దీనికి సహనం, పట్టుదల చాలా అవసరం. ముస్లిమేతరులు తమ సమావేశాలను ఒక సందేశదాత (దాయి)కు అనుగుణంగా నిర్వహించరు. వారివారి ఆచార సాంప్రదాయాలకు అనుగుణంగానే నిర్వహిస్తారు. ఇటువంటి సందర్భాలలో అక్కడ ఏదైనా ఒక సందేశ పరమైన ప్రయోజనం పొందాలంటే, ఖురాన్ గ్రంథంలో పేర్కొన్న ధార్మిక సూత్రమైన ''ఇరాద్'' మన్నింపుల వైఖరి (టేకిట్ఈజీ పాలసి) ని అవలంభించాలి. **"ప్రవక్తా! మృధుత్వం, మన్నింపుల వైఖరిని అవలంబించు, మంచిని ప్రబోధించు, మూర్ఖులతో వాదానికి దిగకు"-7:199** అటువంటి సందర్భాలలో ఎవరైతే జీవిత పరిణతను కలిగిఉంటారో వారితో కలిసి ఇస్లాం సందేశాన్ని వారికి ఇవ్వాలి. ఇంకా వారి ఆచార సాంప్రదాయలను విమర్శించకుండా సందేశాన్ని ఇవ్వాలి. అంతేకాకుండా వారి మతపరమైన ఆచారాలను గౌరవించాలి. తద్వారా సందేశం ఇవ్వటానికి ఉన్న సదవకాశాలు మిగిలి ఉంటాయి. అసంబద్ధమైన సంబంధాలు ఉన్న పరిస్థితులలో సందేశకార్యం నిర్వర్తించటం చాలా కష్టతరమైన విషయం. సహనం మరియు ఉదార స్వభావం ఈ సందేశ కార్యానికి చాలా అవసరం. ఈ సుగుణాలు లేకుండా సందేశ కార్యం ప్రభావాత్మకంగా నిర్వర్తించటం దాదాపుగా అసంభవం. ప్రవక్త ముహమ్మద్ (స) వారి జీవితం మొత్తం కూడా ఈ సందేశ కార్యానికి జ్ఞాన యుక్తమైన ఒక ఆచరణాత్మక నిదర్శనంగా ఉంది.

## 6. ఎత్తైన ప్రదేశ వాసులు (సందేశ దాతలు)

ఖురాన్ గ్రంథం ఏడవ అధ్యాయములో ఈ ఎత్తైన ప్రదేశ వాసుల గురించి ప్రస్తావించటం జరిగింది. ఈ ప్రజలు (దాయీలు) తీర్పుదినం రోజున ఎత్తైన ప్రదేశంలో ఉంచబడతారు. వీరు స్వర్గ నివాసులకు మరియు నరకవాసులకు దేవుడు చేసిన తీర్పును వినిపిస్తారు. ఈ విషయం క్రింది వాక్యములో ఉంది.

> **"ఈ ఉభయ వర్గాల మధ్య ఒక తెర అడ్డుగా నిలుస్తుంది. దాని ఎత్తైన ప్రదేశాల(ఆరాఫ్)పై మరికొందరు ప్రజలు ఉంటారు. వారు ప్రతి ఒక్కర్నీ అతని ముఖాకృతిని బట్టి గుర్తుపడతారు. స్వర్గవాసులను పిలిచి, "మీకు శాంతి కలుగునుగాక" అని అంటారు. వారు స్వర్గంలోనికి ప్రవేశించనేలేదు. కాని దానిని ఆశిస్తున్నారు. వారి దృష్టి నరకవాసుల వైపునకు మళ్ళినప్పుడు ఇలా అంటారు. "ప్రభూ! మమ్మల్ని మటుకు ఈ దుర్మార్గులలో చేర్చకు". తరువాత ఎత్తైన ప్రదేశాలపై ఉన్న ఈ ప్రజలు నరకంలో ఉన్న కొందరు పెద్ద మనుషులను వారి ఆనవాళ్ళ ద్వారా గుర్తుపట్టి ఇలా అంటారు: "చూశారా మీరూ, మీ అనుచర వర్గాలుగానీ, మీరు గొప్పగా భావించిన ఆస్తిపాస్తులుగానీ, ఈరోజు మీకు ఏ విధంగానూ పనికిరాలేదు కదా! మీరు 'వీరికి అల్లాహ్ తన కారుణ్యాన్ని ఏమాత్రం ప్రసాదించడు' అని ప్రమాణాలు చేసి అంటూ ఉండినవారే కదా ఈ స్వర్గ నివాసులు. ఈరోజు వారితోనే 'స్వర్గంలో ప్రవేశించండి. మీకు భయంగాని, దుఃఖంగాని లేదు' అని అనటం జరిగింది".**
>
> **-7:46-49**

అల్ ఖుర్తాబి ప్రకారం, ఖురాన్ వాక్యంలో ఉన్న ఈ ఎత్తైనప్రదేశ వాసులు

అంటే సాక్షులు (షుహదా) అని అర్థం. వీరు ధర్మ సేవలో ఉన్న దేవుని ప్రత్యేకమైన సేవకులు. వీరు ప్రపంచంలో ఉన్న జాతుల ప్రజలు ఏఏ కర్మలు చేసారో వాటికి సాక్షులుగా ఉంటారు. వీరి సందేశాన్ని కొందరు స్వీకరిస్తే, మరికొందరు నిరాకరించారు. ఈ దివ్య సందేశదాతలను ఖురాన్ గ్రంథంలో అనేక బిరుదులతో పిలవటం జరిగింది. ఉదాహరణకు: 'సాక్షులు', 'సుభవార్త హరులు', ' హెచ్చరించేవారు' మొదలైనవి. వాస్తవానికి ఈ పని నిర్వర్తించేవారు దైవసందేశ హరుల (ప్రవక్తల) వర్గానికి చెందినవారు. వీరి తరువాత ఎవరైతే ఈ ప్రవక్తల అడుగుజాడలలో నడిచారో, వారు ఈ దైవ సేవాకార్యాన్ని (దావత్‌ను) తమతమ కాలాల్లో ఉన్న ప్రజలకు అందించారు.

ఏ తుదితీర్పు అయితే మరణానంతరం పరలోకంలో మానవాళిపై సంభవించనున్నదో, ఆ తీర్పు ఈ సాక్షుల (షుహదాల) కార్యాచరణపై (సాక్ష్యంపై) ఆధారపడి ఉంటుంది. ఈ సాక్ష్యం ప్రపంచ ప్రజలను రెండు వర్గాలుగా విభజించివేస్తుంది. ఒక వర్గం సందేశాన్ని స్వీకరించినది అయిఉంటే మరోక వర్గం సందేశాన్ని తిరస్కరించినదై ఉంటుంది. ఈ రెండు వర్గాల ప్రజలు ఒకరితో ఒకరు వేరుచేయబడతారు. వారివారి కర్మలకు అనుగుణంగా తీర్పును పొంది, రెండు విధాలైన తమ కర్మఫలాన్ని పొందుతారు.

ఇది సంపూర్ణంగా దేవుని తీర్పు అయినప్పటికీ, ఈ తీర్పును ఈ ప్రత్యేకమైన దైవ సేవకుల ద్వారా ప్రకటించబడుతుంది. ఎందుకంటే వీరు దైవసందేశ దాతలు మరియు సాక్షులు కాబట్టి. ఈ విషయం వీరికి ఎంతో గౌరవంతో కూడుకున్న వ్యవహారం. తీర్పుదినంనాడు వీరి గురించి ఎత్తైన ప్రదేశములు

నిర్మించబడతాయి. ఎందుకంటే వీరు వాటిపై నిలబడి సమస్త ప్రజలను చూడగలందులకు. తర్వాత వారికి దేవుని తీర్పును ప్రకటించేందుకు.

ఈ సాక్షులు (షుహదా) మరియు సందేశదాతలు (దాయిలు) దైవ సందేశాన్ని ప్రజలకు అందించటానికి గాను అతి తీవ్రంగా కృషిచేసారు. వారు ఈ సందేశకార్యాన్ని తమ సొంత కార్యంగా భావించి, తమ పూర్తి జీవితాన్ని దీని కొరకే పూర్తిగా అంకితం చేసేసారు. కాబట్టి వారు తీర్పుదినం నాడు ఈ ప్రజలకు న్యాయవంతమైన తీర్పు చేసే భాగ్యానికి నోచుకొని దేవునిచే సత్కరింపబడతారు. వారి నిరంతర పరిశ్రమ కారణంగా వారు ఈ ప్రపంచంలో కూడా హెచ్చించబడతారు, అలాగే సత్కర్మలను ఆచరిస్తే మంచి ప్రతిఫలం పొందనున్నారనే దానికి నిదర్శనంగా కూడా వీరు సూచించ బడతారు.

## 7. దైవానికి విధేయత చూపటం-దేవునికి సహాయపడటం.

ఖురాన్ గ్రంథం ప్రకారం ఒక వ్యక్తి దైవాన్ని నమ్మిన తరువాత తన దైనందన జీవితంలో రెండు విధాలైన బాధ్యతలను నిర్వర్తించవలసి ఉంది. మొదటిది ఏమిటంటే, దైవానికి విధేయత చూపటం. రెండు, దైవానికి సహాయ పడటం. దైవానికి విధేయత చూపటం అంటే అర్థం, దేవుడు తన సందేశహరులకు ఇచ్చిన ధర్మగ్రంధాల ఆజ్ఞలకు కట్టుబడి జీవించటం. అలాగే ఆ గ్రంధాలలో నిషేధించిన వాటి నుండి దూరంగా ఉండటం.

దైవానికి సహాయ పడటం అంటే అర్థం 'దైవ మార్గంలో కృషి చేయటం' అని. ఇది కేవలం ఒక నిజమైన విశ్వాసికి మాత్రమే లభించే ప్రత్యేకమైన గౌరవం. ఇది ఖురాన్‌లో ప్రస్తావించబడినటువంటి, దైవ సందేశకార్యం లాంటిదే. కాబట్టి ఇది దేవుడు స్వయంగా ఇష్టపడేటువంటి కార్యం మరియు దేవుని దాసులు నిర్వహించినటువంటి కార్యం. అందుకే దీనిని 'దేవునికి సహాయ పడటం' అని చెప్పటం జరుగుతుంది.

ఏ వ్యక్తి అయితే తాను విశ్వాసినని ప్రకటించుకుంటున్నాడో, ఆ వ్యక్తి దేవుని ఆరాధనకు, నైతికతకు, ప్రజలతో న్యాయమైన వ్యవహారానికి సంబంధించిన దేవుని ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలి. దీని ద్వారానే అతడు దేవుని దాసునిగా నిరూపితమై, దేవుని బహుమానాలను పొందటానికి అర్హుడు కాగలడు. కాని సందేశ ప్రచార (దావా) విషయం దీనికి భిన్నమైనది. ఖురాన్ గ్రంథం ప్రకారం నిరూపితమైన విషయం ఏమిటంటే, దేవునికి వ్యతిరేకంగా ప్రజలు వాదించటానికిగాని, సాకులు చెప్పటానికిగాని అవకాశం లేదు. దేవుడు మనిషిని పరీక్ష నిమిత్తం పుట్టించాడు కాబట్టి ఈ సందేశ ప్రచారానికి ప్రత్యేకమైన ప్రాధాన్యతను కోరుకుంటున్నాడు. ఈ కార్యం దైవికమైన ఒక పరిశ్రమ, దీనిని ప్రజలు దేవుని తరుపున నిర్వర్తించవలసి ఉంది. అప్పుడే వారు దేవుని తరుపున ఆ పరలోకంలో గొప్ప బహుమానాన్ని పొందగలరు. ఈ విషయం ఈ క్రింది ఖురాన్ వాక్యాలలో వివరించబడింది.

**విశ్వసించిన ఓ ప్రజలారా! మర్యం కుమారుడు ఈసా హవారీలతో అన్నట్లు మీరు అల్లాహ్‌కు సహాయకులుకండి. వారితో ఈసా ఇలా**

**అన్నాడు, "అల్లాహ్ వైపునకు పిలిచేపనిలో నాకు సహాయపడేవారు ఎవరైనా ఉన్నారా?" దానికి హవారీలు, "మేము ఉన్నాము అల్లాహ్‌కు సహాయకులం" అని సమాధాన -మిచ్చారు. అప్పుడు ఇస్రాయీలు సంతతిలోని ఒక వర్గం విశ్వసించింది, మరోక వర్గం తిరస్కరించింది. తరువాత మేము విశ్వసించిన వారిని వారి శత్రువులకు వ్యతిరేకంగా బలపరిచాము. వారే ఆధిక్యం వహించారు. -61:14**

ఈ వాక్యం ప్రకారం దేవునికి సహాయ పడటం అంటే ఏమిటి? లేక దైవ సహాయకులు అంటే ఏమిటి? అని మనం చూసినట్లైతే, ఒక వ్యక్తి తనకు తాను సంపూర్ణ మనస్సుతో ఈ దైవిక సందేశ పరిశ్రమకు అంకితమైపోవటమే అని మనకు స్పష్టంగా తెలుస్తుంది. ఇంకా ఆ వ్యక్తి ఈ దివ్య ప్రణాళికలో మనసా-వాచా-కర్మేణా త్రికరణ శుద్ధిగా పాల్గొని, రేపు తీర్పు దినాన ప్రజలు దైవానికి వ్యతిరేకంగా వాదించటానికి ఏవిధమైనటువంటి అవకాశం లేకుండా చేయాలి.

ప్రముఖ ఖురాన్ వ్యాఖ్యాత ఇబ్న్ ఖాతిర్ ఈ విధంగా వివరిస్తున్నారు: "దేవునివైపునకు పిలిచే పనిలో నాకు ఎవరు సహాయపడతారు?" అని అన్నప్పుడు, ఏసు శిష్యులు- "మేము మీకు సహాయకులం. ఏ బాధ్యతతో నైతే మీరు పంపబడ్డారో, ఆ పనిలో మేము కూడా మీకు సహాయకులుగా ఉంటాము" అని అన్నారు. కాబట్టే ఏసు వారు తన శిష్యులను సిరియా దేశంలో ఉన్న ఇస్రాయేలియు, రోమీయుల వద్దకు పంపించారు. ఇదే విధంగా చివరి దైవ సందేశహరుడు కూడా హజ్ జరుగుతున్న సందర్భంలో ప్రజల వద్దకు వెళ్ళి "మీలో ఎవరు నాకు సహాయపడతారు? తద్వారా నేను

ప్రజలకు ఈ దైవ సందేశాన్ని చేరవేస్తాను. ఎందుకంటే ఈ ఖురైష్ నాయకులు నన్ను ఈ సందేశ ప్రచారం నుండి నిరోధిస్తున్నారు కాబట్టి.

## 8. ఒక గొప్ప సత్కారం

నిశ్శందేహంగా ప్రవక్త ముహమ్మద్ (స) వారు సర్వమానవాళి గురించి అవతరించిన దైవ సందేశహరులు. ఆయన అయితే ఈ ప్రపంచంలో కేవలం అతి తక్కువ కాలం మాత్రమే జీవించారు. అయితే ఆయన తరువాత ఈ సందేశకార్య బాధ్యత ఏవిధంగా నిర్వర్తించబడుతుంది అనే సందేహం జనిస్తుంది. ఆయన అయితే తన జీవిత కాలంలో ప్రత్యక్షంగా ఈ బాధ్యతను నిర్వర్తించారు. అయితే ఆయన తరువాత ఈ సందేశ పరిశ్రమా కార్యాన్ని ఆయన అనుచరులైన ముస్లింసమాజం పరోక్షంగా నిర్వర్తించవలసి ఉండింది. దీనిని ఒక తరం తరువాత మరోక తరానికి ప్రవక్త అనుయాయులు అందిస్తూ, ఆయా కాలల ప్రజలకు ఇస్లాం సందేశాన్ని చేరవేసి, వారిని దేవునికి దగ్గర చేయాలి.  ఈ సత్యసందేశం చివరి దినమైన ప్రళయం వరకు కూడా సురక్షితంగా ఉంటుంది.

ఇదే విషయాన్ని ఒక హదీసు (ప్రవక్త వారి ప్రవచనం)లో మరింతగా వివరించటం జరిగింది.  ప్రవక్త ముహమ్మద్ జీవిత చరిత్రలో ఈ హదీసును ఊటంకిస్తూ, ఇబ్న్ హిషామ్... ప్రవక్త ముహమ్మద్ వారు ఏసుప్రవక్తను తనతో పోల్చుకున్నారు. హుదేబియా శాంతి ఒప్పందం తరువాత ప్రవక్త ముహమ్మద్

వారు ఒకసారి తన సహచరుల వద్దకు వచ్చి ఈ విధంగా అన్నారు: 'ఓ ప్రజలారా! నేను సర్వమానవాళి కోసం ఒక కారుణ్యంగా చేసి పంపంబడ్డాను. కాబట్టి, ఏసు శిష్యులు ఏవిధంగానైతే అతనితో విబేధించారో, ఆ విధంగా నాతో విబేధించకండి.' అప్పుడు సహచరులు 'ఓ దైవ ప్రవక్తా! ఏసు శిష్యులు ఏవిధంగా ఆయనతో విబేధించారు? అని అడుగగా, ప్రవక్తవారు ఈ విధంగా అన్నారు: 'ఏవిధంగానైతే నేను మీకు ఈ సందేశ కార్యానికి పిలుపునిస్తున్నానో, అదేవిధంగా ఏసుప్రవక్త కూడా తన శిష్యులకు ఈ సందేశకార్యం నిమిత్తం పిలుపునిచ్చారు. ఏ శిష్యులనైతే దగ్గరగా ఉన్న చుట్టుప్రక్కల ప్రాంతాలకు వెళ్ళి సందేశం ఇవ్వమని ఆదేశించారో, ఆ శిష్యులు ఆవిధంగా చేయటానకి సన్నాహాలు చేసుకున్నారు. కాని ఏ శిష్యులనైతే దూరతీర ప్రాంతాలకు వెళ్ళమని ఆజ్ఞాపించారో అప్పుడు ఆ శిష్యులు నిరాశకులోనై, ఆజ్ఞను ఉల్లంఘించారు. ఎందుకంటే, ఆ శిష్యులకు ఆ దూరప్రాంత ప్రజల భాష మాట్లాడటం రాదు కాబట్టి. అప్పుడు ప్రవక్త ఏసువారు ఈ విషయాన్ని దేవునితో మొరపెట్టుకోగా, ఆ శిష్యులు మహిమాన్వితంగా ఆయా దూరతీర ప్రాంత ప్రజల భాషలను మాట్లాడటం ప్రారంభించారు. అచ్చం ఇదే విధంగా ప్రవక్త ముహమ్మద్(స) వారు కూడా తన శిష్యులను వివిధ ప్రాంతాల రాజులకు, పాలకులకు తన సందేశాన్ని ఇచ్చి పంపించారు.

ఇబ్న్ ఇస్హాఖ్ (ప్రవక్త ముహమ్మద్ జీవిత చరిత్ర రాసిని మొదటి వ్యక్తి) ఈ విధంగా రాస్తున్నారు: ఒకసారి ప్రవక్త ముహమ్మద్ వారు తన శిష్యుల వద్దకు వచ్చి, సందేశ కార్యాన్ని గుర్తుచేస్తూ, 'దేవుడు నన్ను ఈ సమస్త మానవ జాతికోసం కారుణ్యంగా చేసి పంపించాడు. కాబట్టి మీరు ఈ

బాధ్యతను నా తరుపున నిర్వర్తించ వలసి ఉంది. అప్పుడు దేవుడు మిమ్మల్ని తన కారుణ్యంలో తీసుకుంటాడు.' అని అన్నారు.

ఈ సృష్టిలో ఈ సందేశ కార్యానికి మించిన మరో కార్యం ఏదీ లేదు అంటే అది అతిసయోక్తి ఎంత మాత్రం కాదు. ఇది ఎంతో గౌరవాత్మకమైన కార్యం. ఇది దేవుని ప్రాతినిధ్యపు కార్యం. దీనికి మించిన మరో కార్యం అస్సలు మనం ఊహించనేలేము.

ఈ సందేశ కార్యం, దేని ద్వారానైతే మనం ప్రజలను దేవుని ఉగ్రతకు సంబంధించిన హెచ్చరికను అలాగే దేవుని బహుమానానికి సంబంధించిన శుభవార్తను అందిస్తున్నామో అది ప్రత్యక్షంగా దేవుని కార్యం. ఎందుకంటే రేపు తీర్పు దినం నాడు దేవునికి వ్యతిరేకంగా ప్రజలు వాదించటానికి ఏ అవకాశం కూడా ఉండకూడదు కాబట్టి. దేవుడు మానవ జాతిని పరీక్షించటం ప్రధానమైన విషయం కాబట్టి, ఈ పరీక్ష పటిష్టంగా మరియు చెల్లుబాటు అయ్యే విధంగా ఉండాలంటే ఏవో మహిమలు మహత్యాల ద్వారా జరగవలసిన విషయం కాదు. మానవుల ద్వారానే ఈ పరీక్షా కార్యాన్ని నిర్వర్తించటం సమంజసమైన విషయం. అందుకే దేవుడు ఈ దివ్య సందేశ కార్యం కోసం మానవులనే కాంక్షిస్తున్నాడు.

అత్యవసర పరిస్థితిలాంటి ఈ దివ్య సందేశ కార్యం మానవుల కొరకు ఒక గొప్ప వరంలాంటిది. ఎవరైతే ఈ బాధ్యతను స్వీకరించటానికి ముందుకు వస్తారో, వారు దేవుని ప్రత్యేకమైన ఉపకారాలను ఈ లోకంలో పొంది,

మరణానంతరం పరలోకంలో మరిన్ని బహుమానాలను పొందటానికి అర్హులు కానున్నారు.

ఎప్పుడైతే ఒక దైవవిశ్వాసి దైవ ప్రార్థనలో ఉంటాడో, అప్పుడు తాను దేవునికి “విధేయుడను” అనే అలోచనలో ఉంటాడు. అలాగే మరోవైపు ఎప్పుడైతే అతడు ఈ సందేశ కార్యాన్ని నిర్వహిస్తాడో, అప్పుడు “నేను స్వతహాగా దేవుని ప్రణాళికను అమలుపరుస్తున్నాను” అనే ఆత్మానందంలో మునిగి ఉంటాడు. ఒక విశ్వాసికి దీనికి మించిన ఆనంద దాయకమైన ఔషదం మరోకటి ఈ జీవితంలో అసలు ఏదీ లేనేలేదు.

## 9. ఒక మహోన్నతమైన బాధ్యత

ఖురాన్ ఆరవ అధ్యాయంలో ఈ విధంగా చెప్పబడింది:

> **“వారిని అడుగు: ఎవరి సాక్ష్యం అందరి సాక్ష్యం కంటే గొప్పది? అని. ఇలా అను: నాకూ మీకూ మధ్య అల్లాహ్ సాక్షిగా ఉన్నాడు. ఈ ఖురాను నా వద్దకు వహీ ద్వారా పంపబడింది. మిమ్మల్నీ, ఇది ఎవరెవరి వద్దకు చేరుతుందో వారందరినీ నేను హెచ్చరించాలని. అల్లాహ్‌తోపాటు ఇంకా ఇతర దేవుళ్ళు కూడా ఉన్నారని మీరు నిజంగానే సాక్ష్యం ఇవ్వగలరా? ఇలా అను: నేను అలాంటి సాక్ష్యం ఎంతమాత్రం ఇవ్వలేను. దేవుడు ఆయన ఒక్కడే. మీరు చేసే షిర్క్ (దైవేతరారాధన) ను నేను అసహించుకుంటున్నాను.” -6:19**

ప్రవక్త ముహమ్మద్ (స) వారు ఈ సమస్త మానవాళి కోసం ఒక హెచ్చరిక చేసే వారిగా చేసి దేవునిచే పంపబడ్డారు. ఆయనగారు కేవలం 63 సంవత్సరాలే ఈ లోకంలో జీవించారు. అయితే ఇక్కడ ఒక ప్రశ్న తలెత్తుతుంది. అది ఏమిటంటే, ప్రవక్త ముహమ్మద్ వారు ఈ లోకంలో ఇకలేరు కాబట్టి ఆయన సందేశాన్ని ఏవిధంగా అందించటం జరుగుతుంది? అని. ఈ ప్రశ్నకు సమాధానం ఈ పై ఖురాన్ వాక్యంలో ఇవ్వటం జరిగింది.

ఈ పై ఖురాన్ వాక్యంలో ప్రవక్త ముహమ్మద్ వారు "ఈ ఖురాన్ నాపై అవతరించింది. ఎందుకంటే నేను మీఅందరినీ, అలాగే ఎవరికైతే ఈ సందేశం అందిందో వారందరినీ (ప్రజలను) హెచ్చరించేందుకు". అని ప్రకటించారు. ప్రవక్తవారు తన జీవితకాలంలో తన వంతుగా ఈ సందేశాన్ని ప్రజలకు అందించేసారు. అయితే ప్రవక్త ముహమ్మద్ తరువాత ఇప్పుడు ఈ సందేశాన్ని ఏవిధంగా ప్రజలకు అందించాలనే ప్రశ్న ఉదయిస్తుంది. దానికి సమాధానం ఏమిటంటే, దైవ విశ్వాసులు. అంటే ప్రవక్త వారి అనుయాయులు ఈ సందేశ కార్యాన్ని ప్రజలకు చేరవేయటంలో సాధనాలుగా ఉపయోగపడ్డారు. ప్రవక్త ముహమ్మద్వారి తరుపున ఇది ముస్లింల బాధ్యత అయివుంది. ఇది ప్రళయ దినం వరకు కూడా ఇలానే నడుస్తుంది.

ఖురాన్ అనేది దేవుని తరుపున వచ్చిన ఒక హెచ్చరిక. ఇది సామాన్యమైన ఇతర పుస్తకాల మాదిరిగా ఒక మూలన ఏదో ఒక అలమారాలలో దాచి ఉంచవలసిన గ్రంథం కాదు. దీనిని ఖచ్చితంగా ప్రతి కాలంలో కూడా సాధ్యమైనంత మంది ప్రజలకు చేరవేయాలి. ఒకవేళ ప్రవక్త గనుక తన ఈ

ఖురాన్ సందేశ చేరవేత బాధ్యతను నిర్వర్తించకపోయి ఉండినట్లైతే, అప్పుడు ఆయన దేవుని దృష్టిలో ఆయన ప్రవక్త ఎంతమాత్రం కాజాలరు. కాబట్టి ప్రవక్త ముహమ్మద్ వారు తన ఈ బాధ్యతను ఉన్నతమైన ఆధారాలతో నిర్వర్తించి సమస్త ప్రజలకు ఈ ఖురాన్ సందేశాన్ని అందించారు. చివరకు ప్రవక్తవారు ఈ బాధ్యత విషయంలో ఎంత ఆందోళన చెందారంటే స్వయంగా సర్వేశ్వరుడే ఖురాన్ గ్రంథంలో ఈ విధంగా చెబుతున్నాడు: "ఈ ప్రజలు విశ్వసించటంలేదని నీవు నీ ప్రాణాన్నే పోగొట్టుకుంటావా ఓ ప్రవక్తా!-18:6

ఏ బాధ్యత అయితే గతంలో ప్రవక్తవారిపై మోపబడిందో, ఆ బాధ్యత ఇప్పుడు అతని అనుయాయులైన ముస్లిం సమాజంపై మోపబడింది. ముఖ్యంగా ఈ బాధ్యతను ముస్లిం పండితులు (ఉలేమా) నిర్వర్తించాలి. వీరు ప్రజల విషయంలో శ్రేయోభిలాషులుగా, మార్గదర్శులుగా ఉండాలి. ఇంకా ఉన్నతమైన ఆధారాలతో ఈ సందేశ కార్యంలో తల మునకలై తమకు తాము బలి అయ్యేంతగా కృషిచేయాలి.

ఈ సందేశ కార్యం ఏదో ఒక ఆటవిడుపు లాంటిది కాదు. ఇష్టం ఉంటే నిర్వర్తించటానికి, ఇష్టం లేకపోతే మానివేయటానికి. ఇది ఎట్టిపరిస్థితులలో కూడా నిర్వర్తించవలసిన బాధ్యతాయుతమైన కార్యమే. ఏవిధంగానైతే ఈ బాధ్యత నుండి ప్రవక్త ముహమ్మద్‌కే విడుపు (excuse) లేదో, అదేవిధంగా ఆయనగారి అనుయాయులకు కూడా ఏవిధమైన విడుపులేదు. సర్వేశ్వరుడైన అల్లాహ్ దీనినే ఆమోదిస్తాడు. సమస్త మానవ జాతికి అందించవలసిన ఈ సందేశ బాధ్యతను గనుక ముస్లింలు నిర్వర్తించకపోతే, వారు పాటించే

ఇతర ధార్మిక క్రతువులు, పుణకార్యాలు కూడా వారి మోక్షానికి పరలోకంలో ఏమాత్రం పనికిరావు.

వేల మంది పురుషులు, స్త్రీలు ప్రతిరోజూ ఈ దైవ సందేశాన్ని తెలుసుకో కుండానే మరణిస్తున్నారు. వారు దైవుని ఈ సందేశాన్ని స్వీకరించటానకి నోచుకోకుండా పరలోకంలో తమ జీవితాలను ఉన్నతమైన స్థానాలకు చేర్చుకునే అవకాశాన్ని కోల్పోతున్నారు. అటువంటి పరిస్థితులలో దైవ విశ్వాసులుగా మనం ఏమాత్రం వంకలు వెతకకుండా, ఆఘుమేఘాలపై ఈ బాధ్యతను చేపట్టి, ఈ దివ్య సందేశాన్ని ప్రజలకు అందించాలి.

## 10. సమస్యలను ప్రక్కన పెట్టి, అవకాశాలను ఉపయోగించుకోవాలి.

ఖురాన్ 74వ అధ్యాయంలో సర్వేశ్వరుడు తన ఋషీశ్వరునితో:

> **"వస్త్రం కప్పుకుని పడుకున్న మనిషీ! లే, లేచి హెచ్చరించు. నీ ప్రభువు ఘనతను చాటిచెప్పు. నీ దుస్తులను పరిశుభ్రంగా ఉంచుకో, మాలిన్యానికి దూరంగా ఉండు". -74:1-5**

ఈ ఖురాన్ వాక్యంలో చెప్పబడినటువంటి కర్తవ్యాలు సందేశానికి సంబంధించినవే తప్ప, నడవడిక(manners)కు సంబంధించినవి కావు. ఈ వాక్యాలలో ప్రజలను ఏకేశ్వరోపాసన వైపునకు ఆహ్వానించమని ఋషీశ్వరుడు

అయిన ముహమ్మద్‌ను అదేశించటం జరిగింది. ప్రజల దుశ్చేష్టలను పట్టించుకోకుండా, సందేశ కార్యానికి కావలసిన అన్ని రాకల అవకాశాలను ఉపయోగించుకోవాలని ఆదేశించటం జరిగింది.

సందేశ లక్ష్యం కోసం ఒక సందేశదాత ప్రజల వద్దకు వెళ్ళవలసి ఉంటుంది పూర్వం మక్కాలో ఉన్న కాబా గృహం ప్రజలు గుమిగూడేటువంటి ప్రదేశం. పవిత్ర కాబా గృహంలో ఉంచిన విగ్రహాలను ఆరాధించటానికిగాను ప్రజలు అక్కడ సమావేశమయ్యేవారు. ఆ కాబా గృహములో మక్కాలో ఉన్న ప్రతీ తెగవారు కూడా తమ వర్గపు ఒక విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా వారందరూ అక్కడ గుమిగూడేవారు. ఇటువంటి సదవకాశాన్ని చూసుకొని సర్వేశ్వరుడైన అల్లాహ్, ఋషీశ్వరుడైన ముహమ్మద్ వారిని విగ్రహారాధన అనే అపరిశుద్ధత నుండి బయటపడి, అక్కడ సమావేశమయ్యే ప్రజలకు సందేశం ఇవ్వమని దేవునిచే ఆజ్ఞాపించబడ్డారు. ఈ సూత్రాన్నే "సమస్యలను విడిచిపెట్టి, అవకాశాలను పుణికిపుచ్చుకోవటం" అంటారు.

"సమస్యలను విడిచిపెట్టి, అవకాశాలను ఉపయోగించుకోవటం" అనే ఈ జ్ఞానసూత్రం కేవలం ఆనాటి మక్కా కాలానికే కాకుండా ఈనాటి కాలానికి కూడా అవసరమే. ఇక్కడ ప్రధానమైన విషయం ఏమిటంటే, ఒక సందేశ దాతకు కావలసింది తన సందేశాన్ని వినిపించటానికి ఒక జనసమూహం మాత్రమే. మన సందేశం వినటానికి ప్రజలు ప్రత్యేకంగా ఇటువంటి సమావేశాలు ఏమాత్రం ఏర్పాటుచేయరు. ప్రజలు వివిధ లక్ష్యాలతో, వివిధ సందర్భాలలో గుమిగూడుతారు. ఉదాహరణకు: కాబా చుట్టూ ప్రజలు

గుమిగూడటానికి కారణం వారు నిలబెట్టిన విగ్రహాలను ఆరాధించటానికి మాత్రమే. ఇటువంటి సందర్భంలో మనం ఈ 'సమావేశాలను మరియు సమావేశం అయ్యే కారణాలను' వేరువేరుగా చూడాలి. ఒక సందేశదాత ఎట్టిపరిస్థితులలో కూడా సమావేశమయ్యే కారణాలను చూడకూడదు. కేవలం వారి లక్ష్యం ప్రజలు సమావేశం అవ్వటమే అయివుండాలి.

ఋషీశ్వరుడైన ముహమ్మద్ (స) ప్రతిరోజూ కాబా గృహాన్ని సందర్శించి అక్కడ వచ్చిన ప్రజలకు ఖురాన్ గ్రంథాన్ని వినిపించి వారిని ఇస్లాం వైపునకు ఆహ్వానించేవారు. ప్రవక్త ముహమ్మద్ వారి ఈ ఆదర్శాన్ని ఆధారంగా చేసుకుని, ఒక సందేశదాత ప్రజలు గుమిగూడి ఉన్న ప్రదేశాలకు వెళ్ళి అక్కడ దైవ సందేశాన్ని అందించే సదవకాశాన్ని సంపూర్ణంగా వినియోగించుకోవాలి. ఒకవేళ ఆ ప్రజలు దైవేతరారాధన (షిర్క్) చేయటానికి గుమిగూడినా సరే. ఒక సమూహం సమావేశమవ్వటానికి కారణం ఏదైనప్పటికీ అక్కడ చెప్పుకోదగ్గ ఒక సంఖ్య సందేశదాతకు దొరుకుతుంది. కాబట్టి 'సమస్యను విడిచిపెట్టి, సదావకాశాన్ని స్వీకరించాలి' అనే ఏ సూత్రమైతే ఉందో, దానిని ఒక సందేశదాత ఖచ్చితంగా పాటించాలి. ఈ విధమైన పద్ధతే సందేశ కార్యానికి సమంజసమైన విధానం.

ఈ విధమైన జ్ఞానం మాత్రమే దైవ సందేశాన్ని నలువైపులా వ్యాపింపచేయటానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ జ్ఞాన యుక్తమైన విధానాన్ని విడిచిపెట్టి ఏ ఒక్కరు కూడా సత్యసందేశాన్ని ఏమాత్రం కూడా ప్రజలలో వ్యాపింపచేయలేరు. ఇది ఎంతో వాస్తవమైన విషయం.

## 11. విశ్వవ్యాప్త సందేశ లక్ష్యం

ఋషీశ్వరుని ప్రవచనం:

“ఈ భూమండలంపై ఉన్న ఏ గృహంలోనైనా -చిన్నదైనా లేక పెద్దదైనా- సరే దేవుని ధర్మమైన ఇస్లాం సందేశాన్ని ఖచ్చితంగా దేవుడు చేరవేస్తాడు”

ఋషీశ్వరుని ఈ ప్రవచనం రాబోయే తరాలకు ఒక భవిష్యవాణి. అంటే ఈ భవిష్యవాణి ద్వారా ఏవో మహత్యాలు, మహిమలు జరిగిపోయి, ప్రతి ఇంటికి ఈ దైవ సందేశం చేరిపోతుంది అని కాదు అర్థం. ఇది సంపూర్ణంగా కార్యకారణ సిద్ధాంతానికి అనుగుణంగానే ఉంటుంది. ఈ ప్రవచన అర్థం ఏమిటంటే, రాబోయే దినాలలో ఒక సందేశదాత ప్రతి చిన్నా-పెద్దా ఇంటికి తన సందేశాన్ని అందించే అవకాశాలను పొందగలడు. తద్వారా అతడు ప్రతి ఒక్కనికి, స్త్రీ అయినా పురుషుడైనా, ప్రత్యక్షంగానో లేక పరోక్షంగానో ఈ దైవ సందేశాన్ని అందించగలడు. అంటే విశ్వవ్యాప్తంగా ఈ ఇస్లాం సందేశ లక్ష్యం నెరవేర్చబడుతుంది. ఇది ప్రళయానికి ముందుగానే నెరవేర్చబడుతుంది ఎందుకంటే ప్రజలకు సత్యసాక్ష్యం పూర్తిచేయాలి కాబట్టి. తద్వారా దేవునికి వ్యతిరేకంగా ప్రజలు వాదించటానికి ఏ అవకాశం కూడా ఉండదు.

ఈ ప్రస్తుత కాలంలో ముద్రణా మాధ్యమం దీనిని మరింత సులభతరం చేసివేసింది. దీని ద్వారా కొన్ని వందల కోట్ల ఖురాన్ గ్రంథ ప్రతులు ప్రచురితమై విశ్వవ్యాప్తంగా వ్యాపించాయి. ఈ ప్రపంచంలో ఉన్న ప్రజలకంటే కూడా ఈ గ్రంథ ప్రతులు మించిపోయాయి. ఈరోజు ప్రతి పురుషుడూ,

ప్రతి మహిళ కూడా చాలా సునాయాసంగా ఖురాన్ ప్రతిని పొందే అవకాశం ఉంది. అంతేకాదు అంతర్జాలం ద్వారా ఖురాన్ ప్రతిని దిగుమతి చేసుకొని తెరపై చదువుకునే అవకాశం కూడా ఉంది. అలాగే మరోవైపు ఎలక్ట్రానిక్ మీడియా కూడా ఈ దైవ వచనాన్ని వ్యాపింపచేయటానికి ఒక గొప్ప పరికరంగా ఉపయోగపడుతుంది. వీటిద్వారా అనేకమైన ఇస్లాంకు సంబంధించిన అంశాలు ప్రసారం చేయబడుతున్నాయి. వాటిని స్త్రీ, పురుష బేధం లేకుండా అందరూ వింటూ, చూస్తూ ఇస్లాం సందేశాన్ని తెలుసు కుంటున్నారు.

ఋషీశ్వరుడైన ముహమ్మద్ వారి శిష్యుల కాలం అయితే సాంప్రదాయక మైనది. ఆ కాలంలో ఈ ముద్రణా యంత్రాలు లేవు. కాబట్టి వారు ఖురాన్ ప్రతులను ఇతరులకు అందించలేక పోయారు. ఏవిధంగానైతే ఈరోజు మనం అందించగలుగుతున్నామో. వారు ప్రజల వద్దకు వెళ్ళి ఖురాన్ గ్రంధాన్ని చదివి వినిపించేవారు. అందుకే వారు ముఖ్రీ (పఠితులు)గా పిలవబడేవారు. అయితే ఇప్పుడు ముద్రించబడిని ఖురాన్ గ్రంధాలు, ఇతర ఇస్లామీ సాహిత్యం అందుబాటులో ఉన్నాయి కాబట్టి ఒక సందేశదాత వాటిని ప్రజలకు బహూకరించాలి. అదేవిధంగా ఎలక్ట్రానిక్ మీడియాను కూడా ఉపయోగించు కోవాలి.

## 12. ముఖ్రీ (పఠితుని) పాత్ర

ప్రవక్త ముహమ్మద్ (స) వారు తన మొదటి దైవ వాణిని 610 క్రీ.శ. లో

అందుకున్నారు. ఆ దైవవాణిలో ఉన్న మొదటి పదం 'ఇఖ్రా' అనేది. అంటే 'చదువు' లేదా 'పఠించు' అని అర్ధం. దేవుని ఆదేశాన్ననుసరించి ప్రవక్తవారు ఒక ముఖ్రీ (పఠితుడు) అయ్యారు. అప్పటి నుండి ఆయనగారు ప్రజలకు ఖురాన్ గ్రంధాన్ని వినిపించటం ప్రారంభించారు.  ఎప్పుడైతే ఆయనగారు ఒక సమూహాన్ని చూస్తారో, అప్పుడు అక్కడకు వెళ్ళి, ప్రజలకు అప్పటికి అవతరించిన ఖురాన్ సందేశ భాగాన్ని వినిపించేవారు. ఈ విషయం మనం అనేక హదీసులలో చూడగలం.

ప్రవక్త వారి శిష్యులు కూడా ఇదే సూత్రాన్ని అవలంభించేవారు. వాస్తవానికి ప్రతి సహచరుడు కూడా ఒక ముఖ్రీ (పఠితుని)గా మారిపోయేవాడు. ఎప్పుడైతే అతడు కొందరు వ్యక్తులను చూడటం జరుగుతుందో, అప్పుడు అతడు ముఖ్రీగా మారిపోయి, వారికి ఖురాన్ కొంత భాగాన్ని వినిపించేవాడు. మదీనా పట్టణానికి వలస వెళ్ళక ముందు ప్రవక్త ముహమ్మద్‌వారు కూడా తన శిష్యులలో కొందరిని మదీనాకు పంపి, వారిచే అక్కడ ఉన్న వారికి  ఖురాన్ వినిపింపచేసేవారు. ఆయన శిష్యులలో ఒకరు ముసబ్బిన్ ఉమైర్‌గారు. అతని బాధ్యత కేవలం అక్కడివారిని సందర్శించి, వారికి ఖురాన్ వాక్యాలను వినిపించటమే. ఇది అతనికి అప్పజెప్పిన సందేశ కార్యం.

ప్రవక్తవారి మరియు అతని అనుయాయుల కాలంలో ముద్రణా పద్ధతి లేదు. అప్పుడు అవలంభించిన పద్ధతి ఏమిటంటే, ఖురాన్ గ్రంధంలోని కొన్ని భాగాలను కంఠస్తం చేసి, వాటిని ప్రజలకు వినిపించేవారు.

దీని ఆధారంగా చరిత్రను మనం రెండు కాలాలుగా విభజించవచ్చు. అందులో మొదటిది: ముద్రణా పద్ధతులకు వెనుకటి కాలం, రెండవది: ముద్రణా పద్ధతులకు తరువాతి కాలం. మొదటి కాలంలో ఒక ముఖ్రీ (పఠితుని) పాత్ర ఏమిటంటే, ఖురాన్ వాక్యాలను కంఠస్తం చేసి వాటిని ప్రజలకు వినిపించటం. ఎప్పుడైతే ఈ ముద్రణా పద్ధతులు కనుగొనబడ్డాయో, అప్పుడు ఈ ముఖ్రీ (సందేశదాత) పాత్ర సహజంగానే మారిపోతుంది. అప్పుడు వారు ఈ ఖురాన్ ప్రతులను అత్యధికంగా తయారుచేసి, వాటిని ప్రజలకు పంచిపెట్టాలి. ఈ ఆధునిక ముద్రణా పద్ధతులు లేనప్పుడు ఈ పాత్రధారుల పేరు ముఖ్రీ (పఠితుడు)గా ఉంటే, ఇప్పుడు వారి పేరు పంపిణీదారుడుగా మారిపోయింది.

దైవ వాక్యాన్ని ఒక పుస్తక రూపంలో పంచిపెట్టటం అనే కార్యం సాధారణమైన విషయం కాదుగాని, ఇది ప్రశాంతతో కూడుకున్న ఒక గొప్ప ప్రకృతి అన్వేషణా కార్యం. గతంలో ఈ ముఖ్రీ సంస్కృతి ఈవిధమైన అన్వేషణ తోనే ఉద్భవించింది. ఇప్పుడు ఈ ముద్రణా పద్ధతి కాలంలో కూడా పంచిపెట్టే సంస్కృతి (distribution culture) ఈ అన్వేషణా విధానంలోనే కొనసాగాలి.

## 13. దైవిక రక్షణ

మక్కా విజయానికి ముందు (8 హిజ్రీ) మదీనాలోని పరిస్థితులు విశ్వాసుల కొరకు ఏమాత్రం క్షేమకరంగా లేవు. కాబట్టి వారు ప్రవక్తవారి ఇంటి చుట్టూ రాత్రుళ్ళు ప్రహారా కాసేవారు. ఒకరోజు ప్రవక్తవారు ప్రహారా

కాస్తున్న తన శిష్యులతో, 'ఓ ప్రజలారా! మీరు మీ ఇళ్ళకు వెళ్ళిపోండి. దేవుడు నా రక్షణా బాధ్యతను ఆయనే తీసుకున్నాడు' అని అన్నారు.

ప్రవక్తవారు తనపై అదే రాత్రి అవతరించిన ఒక వాక్యాన్ని ఆధారం చేసుకొని తన శిష్యులతో ఈ విషయాన్ని చెప్పారు. ఆ వాక్యం ఏమిటంటే-

> **"ఋషీశ్వరా! నీ ప్రభువు తరుపు నుండి నీపై అవతరించిన దానిని ప్రజలకు అందజెయ్యి. ఒకవేళ నీవు ఆ విధంగా చెయ్యకపోతే, ఆయన ఋషిగా నీవు నీ ధర్మాన్ని నిర్వహించనట్లే. ప్రజల బారి నుండి సర్వేశ్వరుడు నిన్ను రక్షిస్తాడు"** **-5:67**

ఈ ఖురాన్ వాక్యం ప్రకారం మనకు పరోక్షంగా తెలుస్తున్న విషయం ఏమిటంటే, ఎవరైతే ఈ సందేశ కార్యాన్ని నిర్వర్తిస్తారో వారికి దేవుని రక్షణ ఉంటుందనేది. ఇది దేవుని వాగ్దానం. ఈ వాగ్దానం ప్రత్యక్షంగానైతే ప్రవక్త ముహమ్మద్‌కే అయినప్పటికీ, ఎవరైతే (వ్యక్తిగతంగానైనా లేక సామూహింగా నైనా సరే) ఈ సందేశకార్యాన్ని సంపూర్ణంగా ప్రవక్తవారి విధానం ప్రకారమే నిర్వర్తిస్తారో, వారందరికీ ఈ వాగ్దానం వర్తిస్తుంది. ఇది సందేశదాతలకు శాస్వతమైన వాగ్దానం. ఇది కేవలం ఏదో ఒక కాలానికి మాత్రమే పరిమితమైన వాగ్దానం కాదు.

ఈ పై ఖురాన్ వాక్యం ద్వారా స్పష్టంగా తెలుస్తున్న విషయం ఏమిటంటే, ఎవరైతే ఋషీశ్వరుడైన ముహమ్మద్‌ను అనుసరిస్తారో, ఆ అనుచరులు ఈ దైవ సందేశాన్ని ప్రజలందరికీ చేరవేయాలి. అలాగే సర్వేశ్వరుడైన అల్లాహ్

బాధ్యత ఏమిటంటే, ఆయన ఈ సందేశదాతలను ప్రజల దుర్మార్గాల నుండి రక్షించాలి. ఒకవిధంగా చెప్పాలంటే, దేవుని రక్షణ తప్ప మరో విధమైన ఏ చర్య కూడా ఈ ప్రవక్త అనుయాయుల రక్షణకు హామీ ఇవ్వజాలదు. ఒకవేళ ఈ ప్రవక్త అనుయాయులు ఏకాలంలోనైనా ఏదైనా ఒక జాతితో ఏవిధమైన ఆపదకు గురైనా సరే, వారు తప్పకుండా తమకు తాము ఆత్మపరిశీలన చేసుకోవాలే తప్ప, ఆ జాతితో జగడానికి దిగకూడదు. ఎందుకంటే ఎప్పుడైతే ఈ సందేశ కార్యాన్ని విశ్వాసులు విడిచిపెడతారో, అప్పుడే ఈ ఆపదలు విరుచుకు పడతాయి. ఒకవేళ వారు ఈ కార్యాన్ని తిరిగి పునరుద్ధరిస్తే, అప్పుడు దేవుని రక్షణ వారికి లభిస్తుంది.

ఈ సందేశకార్యానికి 'దేవునికి సహాయపడటం' అనే బిరుదు ఇవ్వబడింది. ఈ విషయం ఖురాన్ గ్రంథం 61:14లో చెప్పబడింది. అలాగే ఎవరైతే ఈ సందేశ కార్యాన్ని నిర్వర్తిస్తారో వారు దేవుని సహాయాన్ని అందుకుంటారు (ఖురాన్-47:7). ఇది ఋషీశ్వరుని అనుయాయులకు దేవుని శాస్వతమైన శాసనం. విశ్వాసులైన ముస్లిం సమాజం ఈ దైవసందేశ కార్యానికిగాను కొన్ని ప్రణాళికలను రూపొందించవలసి ఉంది. వారు తమ ఈ ప్రాపంచిక వ్యవహారాలను ద్వితియ స్థాయి ప్రాధాన్యతను ఇచ్చి, ఈ సందేశ బాధ్యతను గనుక నిర్వర్తించినట్లైతే, అప్పుడు వారి ప్రతి సమస్య కూడా యాదృచ్ఛికంగానే సమసిపోతుంది. దీనికి బదులుగా వారు ఈ ప్రాపంచిక సమస్యలనే లక్ష్యంగా చేసుకొని, వాటి పరిష్కారానికి ఎంత ప్రాకులాడినా వారి శ్రమ వృధా ప్రయాసే తప్ప, ఏమీ ప్రయోజనం ఉండదు.

## 14. ఋషీశ్వరుని అనుయాయుల బాధ్యత

దేవుని సందేశం ప్రతి కాలంలోనూ, ప్రతి చోటా నిరంతరంగా అందించ-బడాలనేది దేవుని కార్యాచరణ పథకంలో ఒక భాగం (25:1). ఈ దైవ సందేశం అనే పథకం మొదటి ఋషీశ్వరుడైన ఆదిత్యుడు (ఆదం) నుండి మొదలు చివరి ఋషీశ్వరుడైన ముహమ్మద్(స)వరకు కూడా నిరంతరంగా కొనసాగుతూనే ఉంది. ఈ పథకం ద్వారా ప్రజలను పరీక్షకు గురిచేసి పరీక్షలో నెగ్గిన సజ్జనులను, పరీక్షలో ఓడిపోయిన దుర్జనుల నుండి వేరుచేసి వారికి స్వర్గ-నరకాలను ఆ తీర్పుదినం రోజున ప్రసాదించనున్నాడు ఆ సర్వేశ్వరుడు.

ఋషీశ్వరుడైన ముహమ్మద్(స) సర్వేశ్వరుని అంతిమ సందేశహరుడు. ఇతని తరువాత మరో సందేశహరుడు ఎవ్వడూ రాడు (33:40). ఎందుకంటే, దేవుడు ఖురాన్ గ్రంధాన్ని సురక్షితమైన గ్రంధంగాచేసి అవతరింపజేసాడు కాబట్టి (15:9). స్వయంగా అతనే దీని రక్షణా బాధ్యతను తీసుకున్నాడు. ఏ మానవ మాత్రుడు కూడా ప్రళయం వరకు దీనిలో ఏమాత్రం మార్పుచేర్పులు చేయజాలడు. కాబట్టి మరోక సందేశహరుడు రావలసిన అవసరం ఏమాత్రం లేదు. అయితే ఏమాత్రం కలుషితం కానటువంటి ఈ ఖురాన్ సందేశాన్ని ప్రవక్తకు ప్రత్యామ్నాయంగా ప్రతి కాలంలోనూ, ప్రతి తరానికి అందించవచ్చు. ప్రవక్తల పరంపర నిలిపివేయటం జరిగింది కాబట్టి, ప్రవక్తా పదవి కాపాడ-బడాలనే ఆందోళన ఇప్పుడు అవసరం లేదు. అయితే ఆందోళన పడవలసిన విషయం ఏమిటంటే, ఏవిధంగా ఈ ప్రవక్తల దైవ సందేశాన్ని ప్రతి తరానికి, ప్రతి కాలంలో ఉన్న ప్రజలకు అందించాలి? అనేదే. దానికి చక్కటి పరిష్కారం

కేవలం మనం ఆయా జాతులకు వారివారి మాతృ భాషలలో ఈ ఖురాన్ గ్రంధాన్ని అనువాదం చేసి, వారికి పంచిపెట్టటమే.

ఇదే ప్రవక్త ముహమ్మద్(స) వారి అనుయాయులకు అతి ప్రధానమైన బాధ్యత. ఎప్పుడైతే మనం ఈ సందేశాన్ని ప్రజలకు అందిస్తూ, ఈ బాధ్యతను నిరంతరంగా ఏమాత్రం విడుపులేకుండా చరిత్రలో నిర్వర్తించుకుంటూ పోతామో, అప్పుడే మనం ప్రవక్త ముహమ్మద్ వారి అనుయాయులుగా పిలిపించుకునే అర్హతను కలిగి ఉంటాము. ఇది ఏమాత్రం ఆటవిడుపు కార్యం కాదు. ఇది ముస్లిం సమాజపు ప్రతి వ్యక్తిపై ఉన్న గురుతరమైన బాధ్యత. ఎవరైతే ఇస్లాం ధర్మపు కనీస జ్ఞానం లేకపోయినప్పటికీ సందేశ కార్యం చేయటానకి వారు ఖురాన్ ప్రతులను ప్రజలకు అందించినా సరే వారు సందేశదాతలుగానే పరిగణింపబడతారు. అప్పుడే వారు ప్రవక్త ముహమ్మద్(స) వారి అనుచర సంఘపు (ఉమ్మత్) సభ్యునిగా కొనియాడ బడతారు.

## 15. మూడంచెల సందేశ కార్యం

ముస్లిం సమాజం ఈ సందేశకార్యం నిమిత్తం మూడంచెల పద్ధతిని అవలం -భించవలసి ఉంది. విశ్వసించిన ప్రతి పురుషుడు, ప్రతి స్త్రీ కూడా తాము సత్య సందేశదాతలము అనే విషయాన్ని ఈ మూడంచెల పద్ధతి ద్వారా నిరూపించుకోవాలి. ఎవరైతే ఈ సందేశ పరిశ్రమలో పాల్గొనరో, అటువంటి వారి కర్మలు దేవుని దృష్టిలో వృధాఅవుతాయి. ఈ సందర్భంగా, దేవుడు ఏ

సూత్రం ఆధారంగానైతే ప్రవక్త అనుయాయులకు తీర్పు చేస్తాడో, అదే సూత్రం ఆధారంగా ఒక ప్రవక్తకు కూడా తీర్పు చేస్తాడు.

ప్రతి విశ్వాసి కూడా ఇతరులకు మార్గదర్శకం వహించాలనే తపన కలిగి ఉండటం తప్పనిసరి. ఈ మూడంచెల పద్ధతిలో మొదటిది ఏమిటంటే, ప్రతి విశ్వాసి వ్యక్తిగతంగా ప్రజలకు సందేశం ఇవ్వాలనే తపన(intention) కలిగి ఉండాలి. దీనిని ఇస్లామియా షరియత్‌లో 'నియ్యత్' అంటారు. ప్రత్యేకంగా చెప్పాలంటే, సందేశ పరిశ్రలో నేను కూడా పాల్గొనాలనే తపన, ఆతృత కలిగి ఉండటం అని అర్థం. ఈ తపన, ఆతృత అంటే ఏవో కొన్ని పదాలను పెదాలతో వల్లించటం కాదు. ఇది ఒక అంతరాత్మ ఘోష, హృదయ స్పందన అయివుండాలి. ప్రతి విశ్వాసి కూడా మార్గం తప్పుతున్న ఈ ప్రజలను చూసి కంపించిపోయి వారి విషయంలో ఏకాంతంగా దేవునితో మొరపెట్టు కుంటూ వారి మార్గదర్శకత్వం కోసం కన్నీటి ప్రార్థనలు చేయాలి.

సందేశ రంగంలో ఈ మూడంచెల పద్ధతిలో రెండవ స్థాయి ఏమిటంటే, ప్రతి విశ్వాసి కూడా ఎట్టి పరిస్థితులలో ఈ మార్గంలో అవరోధంగా ఉండ కూడదు. దానికి తగిన జాగ్రత్తలను తీసుకోవాలి. ప్రజల హృదయాల్లో ఇస్లాం పట్ల అసహ్యత గాని, విసుగు గాని కలిగే ఏ చిన్న పని కూడా ఈ విశ్వాసుల ద్వారా జరుగకూడదు. సంబోధకులకు మరియు సంబోధితులకు మధ్య ఏర్పడే ఘర్షణలకు కారణమయ్యే ప్రతి విషయానికీ సంపూర్ణంగా వీరు దూరంగా ఉండాలి. ఈ మార్గంలో వీరు ఎంత శ్రద్ధ తీసుకోవాలంటే, ఒకవేళ వీరి ఆర్థిక, జాతీయ, రాజకీయ ప్రయోజనాలను త్యాగం చేయవలసిన

అవసరం ఏర్పడినా సరే వెనుకంజ వేయకూడదు.

ఈ మూడంచెల పద్ధతిలో మూడవ స్థాయి ఏమిటంటే, దైవ సందేశాన్ని ప్రత్యక్షం(direct)గా నిర్వర్తించటం. ఎవరైతే బహిరంగంగా ప్రసంగించగలరో, గొప్పగా రచించగలరో, ఇంకా ఆధునిక ప్రసార మాధ్యమాల ద్వారా తమ సందేశాన్ని అందించగల సామర్థ్యం కలిగి ఉన్నారో, వారు ప్రజలను ఈ దివ్య సందేశాన్ని స్వీకరించండని నేరుగా అభ్యర్థించాలి. ఇంకా వారు ప్రజల హృదయాలను ఆలోచింపజేసే మరియు బలమైన ప్రభావం వేసే చర్చోప చర్చలు చేసి వారిని అసత్య మార్గాలను విడిచిపెట్టి, సత్యసందేశాన్ని స్వీకరించే వారిగా మార్చగలగాలి.

'సర్వేశ్వరుడు నిన్ను ప్రజల బారినుండి రక్షిస్తాడు' అనే ఖురాన్ పదానికి అర్థం ఏమిటంటే, దైవ సందేశ మార్గంలో కృషి చేయటానికి వంకలు వెతక వలసిన అవసరం లేదు అని. ఎందుకంటే మీరు చూపించే ఏ వంకలను కూడా దేవుడు ఆమోదించడు కాబట్టి. సాధ్యమైన మరియు అసాధ్యమైన ప్రతి విషయాన్ని దేవునికి వదిలిపెట్టి, మీ అస్థిత్వాన్ని సంపూర్ణంగా ఈ సందేశ కార్యంలో నిమగ్నం చేసివేయాలి. ఇది తప్ప ఏ విశ్వాసికి కూడా మరో పని ఎట్టి పరిస్థితులలో కూడా సమంజసమైనది కాజాలదు.

మనిషి ఎంతైతే బరువును మోయగలడో, అంతే బరువును అతనిపై మోపటం దేవుని చట్టం. ఏ బరువును మోసే శక్తి అతనికి ఇవ్వబడిందో, దానికే అతడు జవాబుదారునిగా ఉంటాడు. ఒకవేళ అతడు అనర్హుడైతే,

అప్పుడు అతడు ఇతరుల మార్గదర్శకం కోసం కనీసం తన హృదయంలోనైనా సరే దేవునితో ప్రార్థించాలి.

## 16. మధ్యస్త సమాజం

ఖురాన్ గ్రంథంలో ఈ విధంగా చెప్పబడింది:

**"...ఈ విధంగా మేము మిమ్మల్ని ఒక 'మధ్యస్థ సమాజం'గా చేసాము. ఇకపై మీరు సమస్త మానవ జాతికి సాక్షులుగా ఉంటారు. ప్రవక్త మీకు సాక్షిగా ఉంటాడు" -2:143**

ఈ వాక్య నిర్మాణ క్రమాన్ని గమనించినట్లైతే, ముస్లిం సమాజపు సామూహిక పరిశ్రమ(missionary status) మనకు కనబడుతుంది. ఈ దివ్య ధర్మాన్ని ముస్లిం సమాజం ఋషీశ్వరుడైన ముహమ్మద్(స) ద్వారా సర్వేశ్వరుణ్ణుండి అందుకున్నారు. కాబట్టి వారు ఈ దివ్యధర్మాన్ని ప్రతి తరానికి, ప్రతి కాలంలో కూడా నిరంతరంగా అందించవలసిన బాధ్యతను కలిగి ఉన్నారు. ఈ ఖురాన్ వాక్యంలో 'దాయీ' అనే పద ప్రయోగం ఉంది. అంటే సాక్షి అని అర్థం. (అంటే దేవుని వాక్యాన్ని ప్రజలకు అందించేవాడు అని అర్థం)

వాస్తవం ఏమిటంటే, ప్రతి సందేశహరుని అనుచరసంఘం కూడా ఈ దైవ సందేశాన్ని ప్రజలకు అందించవలసిన బాధ్యతను ఆయాకాలల్లో కలిగి ఉండేది. గతంలో ఈ బాధ్యతను 'అహ్లెకితాబ్' గ్రంథ ప్రజలు కూడా కలిగి ఉన్నారు. ఖురాన్ గ్రంథంలో 'తబియీాన్' అనే పదం వాడబడింది. అంటే 'ఈవిధంగా సర్వేశ్వరుడు తన ఆజ్ఞలను ప్రజలకు స్పష్టంచేస్తాడు' అని అర్థం.

ఈ తబియీన్/సందేశం/సాక్ష్యం అనేది రహస్యమైన విషయం కాదు. అలాగే ఆధిపత్యం చెలాయించే విషయం కూడా కాదు. ఇది కేవలం ఒక సందేశ బాధ్యత. దీనికి మించిన మరొక బాధ్యత ఏదీ లేనేలేదు.

ప్రవక్త ముహమ్మద్ (స.అ.సం) వారి అనుచరులు ఈ సందేశ కార్యభారం విషయంలో అత్యంత బలంగా నొక్కి చెప్పబడ్డారు. ఎందుకంటే, ప్రవక్త ముహమ్మద్ దేవుని అంతిమ ప్రవక్త. అంటే ఇతని తరువాత మరో ప్రవక్త వచ్చే అవకాశమే లేదు. కాబట్టి ఈ దేవుని సందేశాన్ని ఆయన అనుచరులు ప్రపంచంలో ఉన్న సమస్త మానవాళికి అన్ని కాలాల్లో కూడా అందించాలి. ఈ బాధ్యతను ప్రతి ముస్లిం తన ప్రాథమిక బాధ్యతగా భావించి నిర్వర్తించాలి. ఈ సందేశ కార్యం ఎంత నాణ్యతగా ఉండాలంటే, తమ సంబోధితుల పరిభాషలో ఉంటూ వారి శ్రేయోభిలాషను కోరుకుంటూ వారి హృదయాలను హత్తుకునేలా ఉండాలి.

## 17. సందేశం మరియు ప్రక్షాళణ

ఋషీశ్వరుడైన ముహమ్మద్(స) అనుచరులపై మోపబడిన బాధ్యతలను వివరిస్తూ ఖురాన్ గ్రంథం రెండు విధాలైన పదాలను ఉపయోగించింది: 1.'దావా ఇలల్లాహ్' = (ప్రజలను దేవుని వైపునకు పిలవటం). 2.'అమ్ర్ బిల్ మఅరూఫ్ వన్ నహీ అనిల్ మున్కర్' (మంచి చేయమని ఆజ్ఞాపించటం మరియు చెడు నుండి వారించటం). ఈ రెండు పదాలు ఒకదానికొకటి పర్యాయపదాలు కాదుగాని, రెండు విధాలైన బాధ్యతలను వివరించే రెండు

రకాలైన పదాలు. దావా ఇలల్లాహ్ అంటే ముస్లిమేతరులను సర్వేశ్వరుని పైపునకు పిలవటం. దావా అనే పదం ముస్లిమేతరులకు దైవ సందేశాన్ని అందించటం అనే అర్ధంలో వాడబడింది. అలాగే ఇతరత్రా పదాలు కూడా ఈ విషయంలో వాడబడ్డాయి. అవి ఏవంటే, 'ఇన్ధర్' (హెచ్చరిక), 'తబ్షీర్' (శుభవార్త), 'షహాదహ్' (సాక్ష్యం) మొదలైనవి. ఎవరైన సరే ఖురాన్ గ్రంధాన్ని గనుక పరిశీలనా దృష్టితో అధ్యయనం చేసినట్లైతే ఖచ్చితంగా వారు మరిన్ని వివరాలను, నిబంధనలను ఈ సందేశ కార్యం విషయంలో కనుగొనగలరు.

'అమ్ర్ బిల్ మఅరూఫ్ వన్ నహీ అనిల్ మున్కర్' (మంచి చేయమని ఆజ్ఞాపించటం మరియు చెడు నుండి వారించటం) అనే పేరుగల ప్రక్రియ ఏదైతే ఉందో, అది ముస్లింలలో నిర్వర్తించవలసిన ప్రక్రియ. దీనికి ఏదైనా ఒక ప్రభుత్వంతోగాని లేక ఒక అధికారితోగాని ఏవిధమైన సంబంధంలేదు. ఇది ప్రతి ముస్లిం సమాజపు అంతర్గత బాధ్యత. మంచిని ఆజ్ఞాపించటం మరియు చెడు నుండి వారించటం. ఇది ఆధ్యాంతం శాంతియుతమైన ప్రక్రియ. దీనికి బలవంతంతోగాని, హింసతోగాని ఏమాత్రం సంబంధంలేదు.

సందేశ ప్రక్రియ అయితే ప్రళయదినం వరకు కూడా ఒక తరం నుండి మరో తరానికి అందించబడుతూనే ఉండాలి. ఇది ఖచ్చితంగా నిర్వర్తించ వలసిన దైవకార్యం. ఎందుకంటే, ప్రజలకు వ్యతిరేకంగా దేవుడు తన 'హుజ్జత్ను' (సాక్ష్యాన్ని) స్థాపించటానికి. (అంటే, దేవునికి వ్యతిరేకంగా ప్రజలు ఏవిధమైన సాకులు కూడా చూపించటానికి అవకాశం ఉండకూడదు అని). ఏవిధంగానైతే ప్రవక్త వారు తన కాలంలో ఈ సందేశకార్యాన్ని నిర్వహించారో

అదే విధంగా (అదే పద్ధతిలో) ఆయన అనుయాయులు కూడా ఆయన తరువాత ఈ సందేశ కార్యాన్ని నిర్వహించాలి. అలాగే 'ఇస్లాహ్' (ప్రక్షాళణ) లేక 'అమ్ర్ బిల్ మఅరూఫ్ వన్ నహీ అనిల్ మున్కర్' (మంచి చేయమని ఆజ్ఞాపించటం మరియు చెడు నుండి వారించటం) అనే బాధ్యత కూడా అత్యంత ఆవశ్యకమైనదే. ఎందుకంటే ఇది ముస్లిం సమాజపు అంతర్గత సంస్కరణకు ఎంతో ఉపయుక్తమైంది కాబట్టి. ఖురాన్ గ్రంథం ప్రకారం ఈ బాధ్యతను విడిచిపెట్టటం అనేది క్షమించరాని పాపం. ఈ ఆత్మప్రక్షాళణా కార్యం గనుక ముస్లింలు మానివేస్తే, వారు సర్వేశ్వరుని శాపానికి బలైపోతారు. దీనికి బదులు వారు మరే ఇతర బాధ్యతలను నిర్వర్తించినా అది దేవుని వద్ద చెల్లుబాటు కాజాలదు.

## 18. సందేశకార్య నిర్వహణకు గల నిబంధనలు

ఖురాన్ గ్రంథం ప్రకారం, ఒక సందేశదాత ఖచ్చితంగా ఈ రెండు లక్షణాలు కలిగి ఉండాలి. 1. నిజమైన శ్రేయోభిలాషిత. 2. కల్తీ లేని సందేశం. ఈ విషయం ఖురాన్ గ్రంథంలో ప్రవక్త ముహమ్మద్ ద్వారా ఈ క్రింది వాక్యంలో వివరించబడింది:

> **"...నేను సకల లోకాల ప్రభువునకు ప్రవక్తను. మీకు నా ప్రభువు సందేశాలను అందజేస్తాను. నేను మీయొక్క నమ్మదగిన శ్రేయోభి-లాషిని..."** **-7:68**

'నాసి' (సలహాదారు) అంటే శ్రేయోభిలాషి. 'అమీన్' (నిజాయితీ పరుడు) దైవసందేశాన్ని కల్తీ లేకుండా ఉన్నది ఉన్నట్లుగా అందించేవాడు అని అర్థం.

'నాసి' శ్రేయోభిలాషి అంటే ఎవరు? ఏవ్యక్తి అయితే మరో వ్యక్తికి సహాయ -పడుతూ, అతని ఇహ-పరలోకాల సాఫల్యాన్ని కోరుకుంటాడో అతడే నిజమైన శ్రేయోభిలాషి. ఇక్కడ మరింత స్పష్టమైన విషయం ఏమిటంటే, కొందరు చేస్తున్నట్లు వాదోపవాదాలు(debates)ఎంత మాత్రం సందేశ కార్యం కాజాలదు. ఈ వాదోపవాదాల(debates)లో తన ప్రత్యర్థిని ఓడించాలనేదే ప్రధాన విషయంగా ఉంటుంది. ఇంకా ప్రత్యర్థిపై విజయం సాధించాలని భావించి, సాధ్యమైన ప్రతి విషయాన్ని పెట్టుబడిగా పెట్టడం జరుగుతుంది. ఈ వాదోపవాదాలు (debates) అవతలి వర్గాల శ్రేయాన్ని ప్రోత్సహించవు. ఇదేవిధంగా ఒక జాతి శ్రేయం కోసం చేసే కార్యక్రమాలు (national activities) కూడా సందేశ కార్యాలు కాజాలవు. ఎందుకంటే, సందేశ కార్యం అనేది సర్వమానవాళి శ్రేయస్సును కోరుకునే కార్యక్రమం కాబట్టి. ఈ జాతీయ కార్యక్రమాలు కేవలం ఆ జాతకో లేక ఆ వ్యక్తికి సంబంధించిన వర్గానికో ప్రయోజనం చేస్తాయి తప్ప సర్వమానవాళి శ్రయస్సుతో దానికి ఏమాత్రం పనిలేదు. ఒక పని ఏదైతే నిజమైన శ్రేయోభిలాషతతో కాకుండా మరే ఇతర లక్ష్యంతోనైతే ప్రారంభించబడిందో అది ఎంత మాత్రం కూడా సందేశకార్యం కాజాలదు.

ఇక్కడ నిజాయితీ అంటే అర్థం, ఒక సందేశదాత దేవుని సందేశములో ఇతర విషయాలను ఏమాత్రం కూడా కలపకూడదు. అతడు కేవలం దేవుడు పంపిన స్వచ్ఛమైన, కల్తీలేని సందేశాన్ని మాత్రమే ప్రజలకు అందించాలి. ఏవైనా ఆర్థిక పరమైన లేక రాజకీయ పరమైన ఫిర్యాదులను ఈ సందేశ రంగానికి అంటగట్టడం సందేశదాత నిజాయితీకి వ్యతిరేకమైన విషయం.

ఆర్థిక లేక రాజకీయ ప్రాతిపదికపై నడిపే ఏ దైవసందేశ కార్యమైనా సరే అది కేవలం జాతి/వర్గ పరమైన ఉధ్యమంగానే పరిగణింపబడుతుంది తప్ప, వాస్తవానికి అది స్వభావపరమైన సందేశ ఉధ్యమం ఎంతమాత్రం కాజాలదు.

'నాసి' (శ్రేయోభిలాషి) అయిన కారణంగా ఒక సందేశదాతకు ఇది మామూలు విషయం ఎంతమాత్రం కాదు. అతడు తన సంబోధితులైన సందేశగ్రహీతల విషయంలో నకారాత్మక భావాలు(negative feelings)గాని ద్వేష భావాలుగాని తన మనస్సులో ఏమాత్రం కలిగి ఉండకూడదు. అతడు వారి విషయంలో సకారాత్మక భావాలు (positive feelings) కలిగి ఉండాలి. ఈ విషయంలో యేసుక్రీస్తు ఈ విధంగా చెప్పారు: "మీరు ప్రతి ఒక్కరినీ ప్రేమించండి. ఒకవేళ వారు మీ శతృవులైనా సరే". ఎవరైతే ఈ వ్యతిరేక భావాల నుండి తమనుతాము సంపూర్ణంగా ప్రక్షాళణ చేసుకున్నారో, వారే ఈ సందేశకార్యానికి ఖురాన్ నిర్ణయించిన స్థాయి(Quranic standard)ని పూర్తిచేసిన వారు అవుతారు.

## 19. సందేశం మరియు సహనం

ఇస్లాం సందేశ ఉధ్యమం రెండు ప్రధానమైన విషయాలను కలిగిఉంది. 1.సందేశం, 2.సహనం. సందేశం అంటే అర్థం ఖురాన్ గ్రంధపు దివ్య సందేశాన్ని సమస్త ప్రజలకు అందించటం. అలాగే సహనం అంటే, అన్ని విషయాలలో అన్ని సందర్భాలలో కూడా తిరుగుబాటు కాకుండా లొంగుబాటు విధానాన్ని అవలంభించటం. అంటే యధాతధ స్థితిని కొనసాగించటం అని అర్థం.

సందేశ కార్యం సజావుగా సాగాలంటే సహనం అనేది తప్పనిసరిగా ఉండాలి. ఈ ప్రస్తుత ప్రపంచంలో ఒక మనిషి ఎల్లప్పుడూ అప్రశాంత వాతావరణాన్ని ఎదుర్కొంటూనే ఉంటాడు. ఇది ప్రకృతి సహజమైన విషయం ఒకవేళ ఒక సందేశదాత ప్రతి అననుకూల పరిస్థితులలో ప్రజలతో వాదులాడు కుంటూ ఉంటే, అతనికి సందేశ కార్యం నిర్వర్తించటానికి సమయం ఉండదు అంతేకాకుండా సందేశదాతకు మరియు సందేశ గ్రహీతకు మధ్యన ఉన్న అనుకూలవాతావరణం మూసుకుపోతుంది ఏదైతే సందేశ కార్యానికి అత్యంత ప్రధానమైనదో.

సందేశకార్యం ఎల్లప్పుడూ త్యాగాలు అనే మూల్యంతోనే కొనసాగింది. -త్యాగాలు అంటే, ఆస్తిపాస్తుల త్యాగం, భావావేశాల త్యాగం, చివరికి ప్రాణ త్యాగం - ప్రధానంగా భావావేశాల త్యాగం. ఒక సందేశదాత తరచుగా ఈ విధమైన అననుకూల, అప్రశాంత అనుభవాలను ఇతరుల నుండి ఎదుర్కో వలసివస్తుంది. అప్పుడు అతని మదిలో నకరాత్మక భావాలు(negative feelings) ఏర్పడి వారి విషయంలో ద్వేషం, పగ రాజ్యమేలుతాయి. ఎప్పుడైతే ఈ నీచభావాలు ఆ సందేశదాతను లోబరచుకుంటాయో, అప్పుడు సందేశ కార్యానికి కావలసిన అనుకూల వాతావరణం విచ్ఛిన్నమైపోతుంది.

కాబట్టి, ఒక సందేశదాత ఈ విషయాన్ని ఎల్లప్పుడూ దృష్టియందుంచుకొని తన భావావేశాలను త్యాగం చేస్తూ, అనుకూల నైజం అనే మార్గంపై తనకు తాను నడవగలగాలి. సందేశ కార్యానికి తప్పనిసరిగా ఉండవలసిన అనేక నిబంధనలలో ఇది ఒక నిబంధన. దీనికి అతీతంగా సందేశకార్యం అసంభవం.

ఈ లొంగుబాటు తనాన్నే రాజకీయ భాషలో 'యధాతధ స్థితి కొనసాగింపు' అని అంటే, షరియత్ (ధార్మిక) పరిభాషలో సహనం అని అంటారు. సందేశ కార్యం ఎల్లప్పుడు కూడా ఈవిధమైన త్యాగంపై మాత్రమే నిర్వర్తించబడు-తుంది. ఎక్కడైతే సహనం ఉండదో, అక్కడ ఈ సందేశా కార్యం ఉండదు.

సహనం అనేది వాస్తవానికి సందేశకార్యానికి పెట్టుబడి లాంటిది. సహనం అనే ధనాన్ని చెల్లిస్తేనే సందేశమనే వస్తువు లభిస్తుంది. ఒకవిధంగా చెప్పాలంటే ఏవిధంగానైతే ఆర్థిక పరిభాషలో ఒక కొనుగోలుదారునితో 'స్నేహపూరిత ప్రవర్తన' కలిగి ఉంటారో, అటువంటిదే ఈ సహనమనేది. ఒక వ్యాపారవేత్త ఏకపక్ష (బేషరతు) సహనం అనే పద్ధతిని అలవరచుకుంటాడు. అలాగే ఒక సందేశదాత కూడా ఈవిధమైన పద్ధతినే ప్రజలకు దైవ సందేశాన్ని ఇచ్చే సందర్భంలో అలవరచుకోవాలి. ఈవిధమైన సందేశ గ్రహీత (మద్‌ఊ) 'స్నేహపూరిత ప్రవర్తన' పేరే సహనం.

## 20. అంతర్జాతీయ ఉధ్యమం

ఖురాన్ గ్రంథం 25వ అధ్యాయం ఈ వాక్యంతో ప్రారంభమౌతుంది:

**"ఎనలేని శుభాలు కలవాడు ఈ గీటురాయిని తన దాసునిపై అవతరింప జేసాడు. సకల విశ్వవాసులకు హెచ్చరిక చేసేదిగా ఉండేందుకు" -25:1**

'అల్ ఆలమీన్' (జాతులు) అనే పదం ఖురాన్ గ్రంథంలో 73 సార్లు ఉపయోగించబడింది. అంటే ఖురాన్ సందేశం విశ్వవ్యాప్తమైంది. ఖురాన్

తన అనుయాయులలో విశ్వజనీనతను మేల్కొల్పదలచింది. సర్వేశ్వరుడైన అల్లాహ్ ఈ సమస్త విశ్వాన్ని ఒకే సమదృష్టితో చూస్తున్నాడు. తన దాసులైన విశ్వాసులలో కూడా ఇదే విశ్వజనీన దృష్టి అభివృద్ధి చెందాలను అభిలషిస్తున్నాడు. వారు బంధనాల బారి నుండి బయటపడి, తమలో విశాల హృదయాన్ని, ఉదార స్వభావాన్ని పెంపొందించుకోవాలి.

అయితే ఈ విశ్వజనీన దృష్టి ఒక వ్యక్తిలో ఏవిధంగా అభివృద్ధి చెందుతుంది? అని ప్రశ్నిస్తే, ఈ విశాల దృష్టి కేవలం దైవసందేశ ప్రక్రియ వల్లనే అభివృద్ధి చెందుతుంది. మనం ఖురాన్ గ్రంథాన్ని గనుక అధ్యయనం చేసినట్లైతే కేవలం కొన్ని వందల చట్టపరమైన విషయాలు మాత్రమే చర్చించ బడ్డాయి. హదీసు (ప్రవక్త ప్రవచనా)లలో అయితే వందల వేల విషయాలు చర్చించబడ్డాయి. అదే 'ఫిఖా' (ఖురాన్ మరియు హదీసుల సారాంశం)లో నైతే ఈ సంఖ్య లక్షల్లో ఉంటుంది. ఈ సవాలక్ష సమస్యలన్నీ కేవలం ముస్లిం సమాజానికి సంబంధించినవి మాత్రమే. ఈ పొడుగాటి ఆజ్ఞల చిట్టాలో స్వభావంరిత్యా సాధారణమైన ఆజ్ఞ కేవలం దైవ సందేశం మాత్రమే. అంటే దైవ దాసులకు దైవ సందేశాన్ని అందించటమే. సందేశ ప్రక్రియకు ఉన్నటువంటి ఈ గొప్ప స్థానం కారణంగా ఇది అంతర్జాతీయ ఆజ్ఞగా రూపొందింది. ఇతరత్రా ఏఏ ఆజ్ఞలైతే ఉన్నాయో, అవి ముస్లింలకు సంబం -ధించిన (ముస్లిమీకరణ చేయబడ్డ) (Muslim-oriented commandments) ఆజ్ఞలైతే, సందేశ పరమైన ఆజ్ఞ మాత్రం మానవీకరణ (human-oriented command) చేయబడ్డ ఆజ్ఞ.

ఎప్పుడైతే ముస్లింలు ఈ సందేశ కార్యాన్ని దాని వాస్తవ స్థితిలో నిర్వర్తిస్తారో, అప్పుడు వారు తమలో తాము ఈ విశ్వజనీన దృష్టిని అభివృద్ధి పరచుకోగలరు అలాగే వారు తమ ఆలోచనల్లో, తమ ప్రణాళికల్లో విశ్వజనీనతను పొంద గలరు. అప్పుడు వారిలో ప్రతి ఒక్కరిపై దయా,జాలి, కరుణ చూపే స్వభావం ఊపందుకుంటుంది. తాము ప్రత్యేకంగా గుర్తింపబడాలనే ధోరణికి బదులు అందరూ మానవ మాత్రులమనే సమాన భావన ఏర్పడుతుంది. ఈవిధమైన విశ్వజనీన స్వభావం వారి (ముస్లింల) అన్ని వ్యవహారాలను ఈ విశ్వంలో ఒకటిగా మారుస్తుంది.

## 21. ఋషీశ్వరుడైన ముహమ్మద్(స) వాని అనుచరుల హోదా

సర్వేశ్వరుడైన అల్లాహ్ మానవ జాతిని సృష్టించిన తరువాత దాని మార్గ దర్శకత్వం కోసం అనేక మంది సందేశహరులను పంపుతూ వచ్చాడు. ఈ ప్రక్రియ కొన్ని వేల సంవత్సరాలు నడిచింది. చివరిగా తన సందేశహరుడైన ముహమ్మద్(స)ను ఈ లోకమంతటి కోసం పంపించాడు. ఇప్పుడు ప్రళయ దినం వరకు కూడా ఏ సందేశహరుడు కూడా రాడు.

ఇస్రాయేలియులను ఉద్దేశించి ఖురాన్‌లో ఈవిధంగా చెప్పటం జరిగింది.

> **"ఇస్రాయీల్ వంశీయులారా! నేను మీకు చేసిన మహోపకారాన్ని, మిమ్మల్ని ప్రపంచంలోని జాతులలోకెల్ల ఘనతగల ఒక జాతిగా ఆదరించిన విషయాన్నీ గుర్తుకు తెచ్చుకోండి..." -2:47**

దైవ మార్గదర్శకత్వానికి సంబంధించిన ఏ పద్ధతి అయితే ఉందో, అదే

పద్ధతి ఈ వాక్యంలో చెప్పబడింది. ప్రవక్త ముహమ్మద్(స) అనుచరులకు ముందు సర్వేశ్వరుడైన అల్లాహ్ ఇశ్రాయీల్ వంశీయులను ఇదేలక్ష్యం కోసం ఎన్నుకోవటం జరిగింది. అంతిమ ప్రవక్తకు ముందు అనేక మంది ప్రవక్తలు ఈ ఇశ్రాయీల్ వంశంలోనే పంపబడ్డారు. అప్పుడు ఆ ప్రవక్తల సందేశాన్ని ఆయా ప్రవక్తల అనుచరులు ఆనాటి ఇతర జాతులకు అందించవలసిన బాధ్యతను కలిగి ఉండేవారు. కాని తరువాత కాలంలో వారు దైవ గ్రంథాలను చిన్నాభిన్నం చేసి, తమ గొంతెమ్మ కోరికలను అనుసరించటం ప్రారంభించారు.

అప్పుడు సర్వేశ్వరుడైన అల్లాహ్, ఏ అనుగ్రహాలనైతే వారికి ప్రసాదించాడో, వాటిని వారి నుండి తొలగించి, ప్రవక్త ముహమ్మద్(స) వారి అనుచరులకు ప్రసాదించటం జరిగింది. ప్రవక్తవారి అనుచరవర్గాన్ని సమస్త మానవుల కొరకు ఎన్నుకోబడిన ఉత్తమ సమాజంగా ఖురాన్ గ్రంథంలో కొనియాడటం జరిగింది. (3:110) వీరి ఔన్నత్యానికి సంబంధించి ప్రవక్తగారి హదీసులలో కూడా చాలా ప్రవచనాలు చెప్పబడ్డాయి. గతంలో ఏవిధంగానైతే ఇశ్రాయీల్ వంశస్తులను ఈ సందేశకార్యం కొరకు ఎన్నుకోవటం జరిగిందో, అచ్చం అదే సందేశకార్యం కోసం ఈ ప్రవక్తవారి అనుచర వర్గాన్ని కూడా దేవుడు ఎన్నుకోవటం జరిగింది.

ఇప్పుడు, మార్గదర్శకత్వానికి సంబంధించిన ఈ దివ్య సందేశాన్ని ప్రపంచ జాతులకు అందించవలసిన బాధ్యత ముహమ్మద్ అనుచరులైన ముస్లిం సమాజానిదే. కాబట్టి వారు ప్రళయదినం వరకు కూడా ఈ సందేశాన్ని ఒక తరం తరువాత మరో తరానికి అందిస్తూనే ఉండాలి. ఒకవేళ వారు ఈ బాధ్యతను గనుక విస్మరిస్తే, గతంలో ఏవిధంగానైతే ఇశ్రాయీల్ వంశీయులు

దీనిని విస్మరించి దౌర్భాగ్యానికి గురయ్యారో, అదేవిధంగా వీరు కూడా దౌర్భాగ్యానికి గురౌతారని హెచ్చరించటం జరిగింది.

## 22. ఇఖ్వాన్ (సోదరుల) పాత్ర

ప్రవక్తవారు ఒక ప్రవచనంలో తన సోదరుల (ఇఖ్వాన్) గురించి చెబుతూ.. "నేను నా సహోదరులను (అలాగే సహోదరీమణులను) చూడాలని అనుకుంటున్నాను". అప్పుడు ప్రవక్తవారి అనుచరులు 'ఏ మేము మీ సహోదరులము (సహోదరీమణులము) కామా?' అని. అప్పుడు ప్రవక్తవారు "కాదు. మీరు నా సహచరులు. నా సహోదరులు (సహోదరీమణులు) నా తరువాత రానున్నారు. వారు నన్ను చూడకుండానే నన్ను విశ్వసిస్తారు".

ఈ పై హదీసులో, ఏ తన (ఇఖ్వాన్) సహోదరుల (సహోదరీమణుల) గురించయితే ప్రవక్త ముహమ్మద్‌వారు చెప్పారో, వారు తన తరువాత కాలంలో రానున్న విశ్వాసులైవుండి, దైవ సందేశాన్ని ప్రజలలో వ్యాపింపజేస్తారు. ఇంకా వారు చూడకుండానే ప్రవక్తను విశ్వసిస్తారు అనేది.

గత వెయ్యి సంవత్సరాల వరకు కూడా ఈ ఇఖ్వానుర్రసూల్ (ప్రవక్తవారి సహోదరులు) అనే పదం అస్పష్టంగానే ఉండేది. ఈ సహోదరులు ఎవరై ఉంటారు? భవిష్యత్తులో వారి పాత్ర ఏమై ఉంటుంది? అనే విషయం అస్పష్టంగానే ఉండేది. కాని ఇప్పుడు ఈ బిరుదు ఒక ప్రత్యేకమైన వర్గానికి వర్తిస్తుంది, అలాగే అది ఏ పాత్రను పోషిస్తుందో అనే విషయం కూడా

ఇస్లామిక్ చరిత్రలో మొదటి సారిగా సుస్పష్టమైపోయింది.

ఈ హదీసు ప్రకారం మనకు తెలుస్తున్న విషయం ఏమిటంటే, ప్రవక్తకు సంబంధించిన సందేశ పాత్ర ఏదైతే ఉందో, అది మరింతగా నిర్వర్తించవలసిన కార్యం. అంటే దైవ సందేశాన్ని స్వచ్ఛతతోనూ, కల్తీ లేని రూపంలోనూ ఈనాటి భాషలో- అంటే ఆధునిక శాస్త్రీయ భాషలో - ప్రజలకు అందించాలని.

ప్రస్తుత కాలపు ఈ సందేశ సమూహం, ఇఖ్వానుర్రసూల్ (సందేశహరుని సహోదరులు) అనే ఏ గౌరవప్రదమైన బిరుదును కలిగి ఉందో, దానికి సమర్థవంతమైన వ్యక్తుల అవసరం ఏంతైనా ఉంది. ఇప్పుడు ప్రవక్తను అనుసరించే ప్రతివారిపై ఉన్న బాధ్యత ఏమిటంటే, వారు ముందుగా తమ సామర్థ్యాన్ని, స్వతహాగా ఇస్లాంను తెలుసుకొనుట ద్వారా దానిని వాస్తవరూపంలో మార్చగలగాలి. ఆ తరువాతనే వారు దాయీ (సందేశ దాత)లు కాగలరు ఆ పదం కోరే వాస్తవార్థంలో. ఈ సందర్భంగా సర్వ మానవుల శ్రేయోభిలాషులుగా మారటం ఎంతో అవసరం. అప్పుడే ఈ క్రింది హదీసు వారి విషయంలో నిజమౌతుంది.

*“సర్వేశ్వరుడైన అల్లాహ్ ఇస్లాం సందేశాన్ని అందించనటువంటి ఇల్లు -పెద్దదైనా లేక చిన్నదైనా - మిగిలి ఉండదు”.*

ఇది ఎన్నుకోబడిన వ్యక్తులకు సంబంధించిన విషయం కాదు. ఇది తమ బాధ్యతను నిర్వర్తించటానికి సంబంధించిన విషయం. అలాగే సందేశ కార్యం నిమిత్తం జీవించేవారి, సందేశ కార్యం నిమిత్తం మరణించేవారి విషయం.

వారు తమ జీవితంలో జరిగే ప్రతి విషయానికి రెండవ స్థానం ఇచ్చి, ఈ సందశ కార్యానికి మొదటిస్థానం ఇచ్చేవారు. ఇటువంటివారే తమ బాధ్యతను సంపూర్ణంగా నిర్వర్తించగలరు.

## 23. భారత దేశంలో సందేశ పరిశ్రమ

ప్రవక్త ముహమ్మద్(స) వారి ఒక ప్రవచనంలో, ఒక భవిష్యవాణిని మనం చూడగలం. అదేమిటంటే, రాబోయేదినాలలో భారతదేశంలో ఒక సమూహం (ఉస్‌బహ్) ఏర్పడుతుంది. ఈ సమూహం సత్యసందేశాన్ని ముఖ్యంగా భారతీయ్యులకు, అలాగే అధిక శాతం ప్రపంచ వాసులకు అందిస్తుంది. ప్రజలకు స్వర్గమార్గాన్ని చూపిస్తుంది.

ఈ హదీసు మనకు తెలుపుతున్న విషయం ఏమిటంటే, భారతదేశంలో ఈ సందేశకార్యాన్ని నిర్వర్తించే ఈ సమూహం (ఉస్‌బహ్) నరకాగ్ని నుండి రక్షింపబడుతుంది. వాస్తవానికి స్వర్గద్వారాలు వారి కొరకు తెరవబడి ఉంటాయి. ఆ స్వర్గంలో వారు శాస్వతంగా ఉండే స్థలాన్ని కనుగొంటారు. కాబట్టి మనం పూర్తి నమ్మకంతో ఈ లక్ష్యం కోసం అంకితమైపోవాలి. ప్రవక్త అనుచరుడైన ప్రతివ్యక్తి (స్త్రీ/పురుషుడు) కూడా ఈ సమూహంలోఅంతర్భాగం అయిపోవాలని భావించాలి. ఈసమూహానికి ముందుగానే శుభవార్త అందించ -బడింది ఒకవేళ ఇది తన బాధ్యతను గనుక నిర్వర్తిస్తే.

వాస్తవం ఏమిటంటే, ఋషీశ్వరుడైన ముహమ్మద్(స)వారి పరిశ్రమ

(mission) ఏదైతే ఉందో, అది ప్రపంచాన్ని దైవేతరారాధన నుండి విముక్తిని ప్రసాదించి, దానిని ఏకేశ్వరోపాసన (తౌహీద్) వైపునకు తీసుకొని వస్తుంది. ఈ సందేశ కార్యం, భూమండలపు ఒక అతిపెద్ద భూభాగంపై నిర్వర్తించబడి, భారతదేశంలో సమంజసమైన రీతిలో నిర్వర్తించబడకపోవటం అనేది వేరే విషయం. అయితే ఇప్పుడు ఈ సందేశ కార్యం ద్వారా ప్రవక్తవారి పరిశ్రమ ఈ భారతదేశంలో పరిపూర్ణం చేయటానికి సమయం ఆసన్నమయిపోయింది. ముఖ్యంగా దైవగ్రంథమైన ఖురాన్ ప్రతులను ఆంగ్ల మరియు హిందీ భాషలలో అనువాదం చేయటం ద్వారా.

మానవులందరికీ దైవ సందేశం అందే సమయం ఒకటి రానుంది. దేని గురించైతే సమస్త మానవాళి ఎదురుచూస్తుందో. ఈ దైవ సందేశానికి మించిన కార్యం మరొకటి లేనేలేదు. ఈ సందేశకార్య నిర్వహణ ద్వారా దైవ సహాయం పొందటం తప్ప, మన రక్షణకు మరొక విషయం ఏదీకూడా హామీలేదు. ఇది దేవుని నిశ్చయాత్మకమైన విధానం. అలాగే దేవుడు తన వాగ్దానాన్ని సంపూర్ణంగా అమలుచేసే సమయం కూడా ఎంతో దూరంలో లేదు.

## 24. సాహిత్య, ఆధునిక సమాచార వ్యవస్థ ద్వారా సందేశకార్యం

ఈ భూప్రపంచంపై ఏఏ పనులు నిర్వహించబడుతున్నాయో, వాటిలో అత్యంత ముఖ్యమైన పని ఈ సందేశకార్యమే. ఇది ఋషీశ్వరుల కార్యం. ఈ సందేశ కార్యం కృత్రిమమైన కార్యం ఎంతమాత్రం కాదు సరికదా, ఇది ప్రకృతి పరమైన కార్యం. ఈ సందేశ కార్యాన్ని మనం మన దైనందిన

కార్యాలతో కలిపి చేసేటువంటి కార్యం. ఈ సందేశ కార్యాన్ని పూర్వకాలంలో అయితే వ్యక్తిగత పరిచయాల ద్వారా అలాగే అనేక ఇతరత్రా కారణాలతో సమావేశమయ్యే సందర్భాలలో నిర్వర్తించేవారు. ఆ కాలంలో ముద్రణా యంత్రాలు లేవు. కాగితం అయితే అతి కష్టం మీద దొరికేది. అప్పుడు ప్రజలు ఈ కార్యానికి గాను చర్మాలను, ఆకులను ఉపయోగించేవారు. కేవలం ఒక ఖురాన్ ప్రతిని తయారుచేయటానికి లేఖకునికి ఒక నెల సమయం పట్టేది. కాని ఇప్పుడు పరిస్థితి మొత్తం మారిపోయింది. ఆధునిక శాస్త్ర-శాంకేతికత అన్ని రంగాలలో కూడా అద్భుతమైన పెను మార్పును తీసుకొని వచ్చేసింది. మృధువైన, అందమైన కాగితాన్ని, అలాగే వేగవంతమైన ముద్రణా యంత్రాలను కలిగి ఉన్నాము. ఇవి మన లక్ష్యాన్ని మరింత సులభతరం చేసేసాయి. మనకు కావలసినన్ని ఖురాన్ ప్రతులను, ఇతర ఇస్లామీ సాహిత్యాన్ని మనం తయారుచేసుకోగలం. తద్వారా మనం దైవ సందేశం అంటే ఏమిటో ఇప్పటికీ తెలియని వారికి దైవ సందేశాన్ని అందించ గలం. అన్ని చోట్లా దొరుకుతున్న సందేశ సాహిత్యాన్ని మనం ప్రభావాత్మకంగా తయారుచేసుకోగలం. ప్రతి స్త్రీ, ప్రతి పురుషుడూ ఈ అవకాశాన్ని ఉపయో -గించుకోవాలి. ముస్లిమేతర సోదర-సోదరీమణులకు దైవ సందేశాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో తయారుచేసుకున్న ఈ ఇస్లామీ సాహిత్యాన్ని మనలో ఉన్న ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలి.

తరచుగా జరిగే పరస్పర సమావేశాలు మరియు మత స్వేచ్ఛ వంటివి కూడా ఈ సందేశ కార్యానికి సహాయకారిగానే ఉంటాయి. సమాచార అవకాశాలు ఏవైతే ఉన్నాయో, అవి చాలా విరివాగానే అందుబాటులో

ఉన్నాయి. వాటిని మనం ఈ సందేశ కార్యానికి ఉపయోగించుకోవచ్చు. ఈ ఆధునిక శాస్త్ర-సాంకేతిక యుగం మన ఈ సందేశ కార్యానికి ఎంతో అనువైన యుగం.

## 25. ఖురాన్ - ఒక సందేశ గ్రంథం

ఖురాన్ ప్రజలను ఏకేశ్వరునివైపునకు ఆహ్వానించే సందేశ గ్రంథం. దేవుని సృష్టి ప్రణాళికను మానవునికి తెలపటం దాని ప్రధాన లక్ష్యం. ఈ ప్రపంచాన్ని ఎందుకు సృష్టించాడో, మానవజాతిని ఈ భూమిపై నివశింపచేసే ఉద్ధేశ్యం ఏమిటో, మానవుని జీవితం ద్వారా దేవుడు ఏమికోరుకుంటున్నాడో, అలాగే మరణం తరువాత మనిషి ఏ విషయాన్ని ఎదుర్కొనబోతున్నాడో అనే ఇత్యాది వాస్తవ విషయాలను తెలిపి, మరణం తరువాత మనిషి ప్రయాణం యావత్తూ జీవమయం కావటానికిగాను ఖురాన్ గ్రంధాన్ని ఒక మార్గదర్శిగా పంపాడు.

ఈ వాస్తవ విషయాన్ని ఖురాన్ అనేక చోట్ల ప్రస్తావించింది. ఇది కేవలం ఒక తెగనో, ఒక వర్గాన్నో, లేక ఒక జాతినో సంబోధించటం లేదు. సర్వ మానవాళినీ ఇది సంబోధిస్తుంది. 'ఇన్సాన్' అనే పదంతో ఇది మానవాళిని సంబోధిస్తుంది. అంటే ఓ మానవులారా! అని పిలుస్తూ, వారిని ఈ సృష్టి గురించి, దాని కర్తను గురించి ఆలోచించమని కోరుతుంది. మానవుణ్ణి లక్ష్యరహితంగా సృష్టించలేదని వాదిస్తూ, సర్వేశ్వరుడైన అల్లాహ్‌ను మాత్రమే ఆరాధిస్తూ, ఆయనతో ఎవరినీ, దేనినీ కూడా సహవర్తులుగా చేయవద్దనే ఒక గొప్ప లక్ష్యంతోనే సృష్టించాడని వెలుగెత్తి చెబుతుంది.

ఖురాన్ గ్రంథం చూడటానికైతే అరబీ భాషలో ఉంది. కాని అది వాస్తవానికి ప్రకృతి భాషలో ఉంది. అంటే సృష్టి చేసే సందర్భంలో దేవుడు సమస్త మానవులతో మాట్లాడిన భాషలో. మానవాళిని ఉద్దేశించి దేవుడు పిలిచిన ఈ పిలుపు సర్వమానవుల స్మృహలో నిక్షిప్తమై ఉంది. అందుకే ఖురాన్ గ్రంథం విశ్వవ్యాప్తంగా అందరికీ అర్ధమౌతుంది -కొందరికి సాధారణ చేతనా వస్థలోనైతే, మరికొందరికి ఉపచేతనా వస్థలో అర్ధమౌతుంది- ఈ వాస్తవ విషయాన్ని ఖురాన్ గ్రంథంలో ఈ విధంగా చెప్పటం జరిగింది - ‘‘ఎవరికైతే జ్ఞానం ఇవ్వబడిందో వారి హృదయాలలో ఇది స్పష్టమైన అవతరణ’’ అని. ఈ వాక్యం ఏమిచెప్పదలచుకుందంటే, ‘‘దుర్మార్గులు తప్ప మా గ్రంథాలను ఎవరూ తిరస్కరించరు’’ అని. (29:49)

ఈ పై సత్యాన్ని ఖురాన్ గ్రంథం ద్వారా మనిషికి ఉన్న చేతనావస్థ(on a conscious plane)స్థాయిలో వివరిస్తే, మనిషి మదిలో ప్రారంభం నుండే సుప్త చేతనావస్థ(pre-exists in man at the level of the subconscious) స్థాయిలో ఈ సత్యం నిక్షిప్తమై ఉంది. ఖురాన్ సందేశం ఏదైతే ఉందో, అది మానవునికి అపరిచితమైన, వింతైన సందేశం ఏమాత్రం కాదు. వాస్తవానికి ఈ సత్యం ఏదైతే మనిషి తన నోటి ద్వారా ప్రకటిస్తాడో, అది అతని నైజానికి అనుగుణ్యంగానే ఉంటూ, అతనికి సుపరిచితమైనదిగానే ఉంది.

ఎప్పుడైతే సర్వేశ్వరుడైన అల్లాహ్, మానవులను సృష్టించాలనుకొని, మొదటి మానవుడైన ఆదంని (శివుణ్ణి) సృష్టించాడో, అప్పుడే, భవిష్యత్తులో రానున్న

సర్వ మానవులను కూడా ఆదం (శివుని) వీపు నుండి సృష్టించి, వారందరి ఆత్మలతో స్వయంగా మాట్లాడాడు. ఈ విషయం మనం ఖురాన్ గ్రంథంలో ఈ విధంగా చెప్పబడింది.

> **"ప్రవక్తా! ప్రజలకు ఆ సమయాన్ని జ్ఞాపకం చెయ్. అప్పుడు నీ ప్రభువు ఆదం సంతతి వీపుల నుండి వారి సంతానాన్ని తీసి, స్వయంగా వారిని వారికే సాక్షులుగా నిలబెట్టి అడిగాడు: 'నేను మీ ప్రభువును కానా?' అని. దానికి వారు 'నిశ్చయంగా మీరే మా ప్రభువు, మేము దీనికి సాక్ష్యమిస్తున్నాము' అని అన్నారు. మేము ఇలా ఎందుకు చేశామంటే, ప్రళయదినం నాడు మీరు, 'మాకు ఈ విషయం తెలియదు' అని అనకుండా ఉండేందుకు..." -7:172**

ఖురాన్ సారంశం ఏదైతే ఉందో, అది మనిషి తత్వం మొత్తానికి తెలియనిది ఏమాత్రం కాదు సరికదా, అతని నైజానికి సుపరిచితమైనదే. ఒకవిధంగా చెప్పాలంటే, మనిషి మేధస్సును తెరిస్తే ఏముంటుందో, ఖురాన్‌లో కూడా అదే ఉంటుంది.

ఖురాన్ అనేది సురక్షితమైన దైవ మార్గదర్శకత్వం. ఇది మానవుని నైజంతో సంబోధిస్తుంది. ఇది మానవుల అన్ని ప్రశ్నలకు జవాబు. ఇది మానవుని ఇహ-పరలోకాల సాఫల్యాల రహస్యాలను తెలుపుతుంది. ఇది కేవలం సిద్ధాంతపరమైన గ్రంథమే కాదు, గత చరిత్రలో ఏ శక్తి ద్వారా విజేతలయ్యారో, ఆ సూత్రాలను తెలిపే గ్రంథం కూడా. 'అరబ్బుల చరిత్ర'('The History of the Arabs')అనే తనపుస్తకంలో ప్రొఫేసర్ ఫిలిప్‌హిట్టీ ఈవిధంగా వ్రాసూ...

'ముస్లింల మతం అయితే విజయాన్ని సాధించింది. కాని వారి సైన్యాలు అపజయం పాలయ్యాయి'.

కాబట్టి ఎవరైతే సందేశకార్యం నిర్వర్తించాలనే ఆతృతతో బయలు దేరారో, వారు దేనినీ ఆశించకూడదు. కేవలం ఒక్క ఖురాన్ మాత్రమే వారి సందేశ పరిశ్రమకు కావలసిన అన్ని అవసరాలను తీరుస్తుంది.

## 26. సందేశము మరియు ప్రార్థన

కొన్ని సందర్భాలలో మనం ఒక వ్యక్తికి దైవ సందేశం ఇవ్వాలని చాలా ఆశ పడతాము. అయితే ఆ వ్యక్తి మన ఆశయానికి వ్యతిరేకంగా కనబడతాడు అలాంటప్పుడు మనం ఏంచేయాలి? అంటే, అప్పుడు ఒక సూత్రం ఉంది. ఆ సూత్రం ఏమిటంటే, ఎక్కడైతే మనకు సందేశం ఇచ్చే అవకాశం ఉంటుందో, అక్కడ సందేశాన్ని వినిపించాలి. ఎక్కడైతే మనకు సందేశం ఇవ్వటానికి అనుకూలత ఉండదో, అక్కడ వారి కొరకు కేవలం దుఆ (ప్రార్థన) చేయాలి. 'ఓ దేవా! నీ దయతో ఈ వ్యక్తికి సత్యమార్గాన్ని చూపించు' అని.

ప్రస్తుత కాలంలో ప్రజల పరిస్థితి ఎలా ఉందంటే, తమ జీవితంలో ఏదైనా సమస్య ఎదురైతేనే దేవుని వైపు మరలి, అతనిని ప్రార్థిస్తున్నారు. కాని సందేశ రంగంలోనైతే అసలు ఈ దుఆ (ప్రార్థన) ప్రాముఖ్యతను గుర్తించటమే లేదు. ఏవిధంగానైతే ప్రాపంచిక ఇతరత్రా వ్యవహారాలలో ఈ ప్రార్థనకు ఏ సముచిత స్థానమైతే ఉందో, అదేవిధంగా ఈ సందేశ కార్యంలో

కూడా ఈ ప్రార్ధనకు ఎంతో అత్యున్నతమైన స్థానం ఉంది. వాస్తవం ఏమిటంటే, ఈ ప్రార్ధన అనేది సందేశ కార్యంలో అవిభాజ్యమైన భాగంగా ఉంది. ప్రార్ధనకు అతీతంగా ఈ సందేశ కార్యం ప్రభావవంతంగా నిర్వర్తించ జాలదు.

ప్రార్ధన అనేది కేవలం సందేశ గ్రహీత(మదు)కు మాత్రమే సంబంధించింది కాదు. ఇది సందేశ దాత (దాయీ)కు కూడా సంబంధించినదే. ఒక సందేశ దాత నిరంతరంగా తన విషయంలో దేవునితో ప్రార్ధిస్తూ ఉండాలి. అలాగే తాను ఎవరికైతే ఈ దైవసందేశాన్ని అందించాడో, ఆ వ్యక్తి (మద్‌ఊ)కి సన్మార్గం ప్రసాదించమని కూడా దేవునితో ప్రార్ధిస్తూ ఉండాలి. ఇంకా తన ఈ సందేశ కార్యం సజావుగా జరగటానికి కావలసిన అన్ని రకాల సౌకర్యాలు ప్రసాదించ మని దేవునితో ప్రాధేయపడాలి.

ఇదే పద్ధతి సందేశ గ్రహీత విషయంలో కూడా. ఒక సందేశదాత (దాయీ) తన సందేశ గ్రహీత యొక్క శ్రేయోభిలాషియై ఉండాలి. ఈ శ్రేయోభిలాషతే అతని మార్గదర్శకత్వం కోసం దేవునితో ప్రార్ధించేలా చేస్తుంది. ఒకవ్యక్తి దైవ సందేశాన్ని అంగీకరించాలంటే, దానికి దేవుని అనుమతి ఉండాలి. దేవుని సహాయంతోనే ఎవరైనా ఈ సత్యసందేశాన్ని స్వీకరించటానికి మార్గ దర్శకత్వం చేయబడతారు. ఒక సందేశగ్రహీత సన్మార్గం పొందాలంటే, సందేశ దాత దేవునితో నిరంతరంగా ప్రార్ధిస్తూనే ఉండాలి. ప్రవక్త ముహమ్మద్(స) వారు పగటిపూట ప్రజలను దైవ ధర్మం వైపునకు ఆహ్వానిస్తే, వారికి సన్మార్గం ప్రసాదించు దేవా! అని రాత్రుళ్ళు దైవాన్ని ప్రార్ధించేవారు.

## 27. సందేశం కోసం వలసపోవటం

ఈ ఆధునిక కాలంలో ప్రపంచం శాస్త్ర-సాంకేతిక రంగాలలో గణనీయంగా అభివృద్ధిని సాధించిన సందర్భంగా ముస్లింల ఒక పెద్ద వర్గం అభివృద్ధి చెందిన ప్రపంచ దేశాలకు వలస వెళ్ళిపోయింది. దాదాపుగా ఇటువంటి వారి సంఖ్య 15 మిలియన్లుగా ఉంది. ఆధునిక పరిభాషలో వీరిని 'చెదిరిపోయిన ముస్లింలు' (Muslims in Diaspora) అని పిలవవచ్చు.

ఈ విధంగా చెదిరిపోవటం అనే ప్రక్రియ ముస్లిం దేశాలలో పెద్ద ఎత్తున రెండు సార్లు సంభవించింది. ఏడవ శతాబ్దంలో మొదటిసారి, అలాగే ఇరవైవో శతాబ్దంలో రెండవసారి.  ప్రవక్త ముహమ్మద్(స) వారు తన చివరి హజ్ సందర్భంగా తన అనుచరులను ఉద్దేశించి ఈ విధంగా చెప్పారు: ' నేను దేవుని తరుపునుండి ఈ సమస్త ప్రపంచం కొరకు పంపబడ్డాను. కాబట్టి, ఎవరైతే ఇప్పుడు ఇక్కడ హాజరై ఉన్నారో, వారు ఇక్కడలేని వారికి ఈ దైవ సందేశాన్ని అందించాలి'. ప్రవక్తవారి ఈ ఆజ్ఞను శిరసా వహిస్తూ, ఒక పెద్ద అనుచర వర్గం తమ ఇళ్ళను విడిచిపెట్టి, ప్రపంచపు నలుమూలలా వెళ్ళిపోయి, అక్కడ వారి ప్రదేశాలలో ఈ దైవసందేశ కార్యాన్ని నిర్వర్తించారు.

ఋషీశ్వరుడైన ముహమ్మద్ ఉవాచ: "ఎవరైతే దేవుని కొరకు మరియు అతని సందేశహరుని కొరకు వలసపోతారో, వారి ఈ వలసపోవటం దేవుని కొరకు మరియు అతని సందేశహరుని కొరకు చేసిన వలసగా పరిగణింప బడుతుంది. ఎవరైతే ఈ ప్రాపంచిక ప్రయోజనాల కొసమో లేక ఒక స్త్రీని

వివాహం చేసుకోవటానికో వలసపోతే, అప్పుడు ఆ వలసపోవటం అనేది ఈ ప్రాపంచిక ప్రయోజనాల కోసం, ఆ స్త్రీ కోసం చేసిన వలసగా పరిగణింప బడుతుంది.''

ఈ హదీసు వెలుగులో మనం గమనించవలసిన విషయం ఏమిటంటే, ప్రవక్తవారి అనుచరులు చేసిన వలస కేవలం సందేశం కోసమే అనేది. కాబట్టి వారు సందేశ ప్రతిఫలాన్ని పొందుతారు (అంటే వీరి ద్వారా ప్రజలు ధర్మాన్ని స్వీకరిస్తారు అని). కాని ఈనాటి ముస్లిం లు చేసే వలస కేవలం ప్రాపంచిక ప్రయోజనాల కోసం మాత్రమే చేస్తున్నారు. కాబట్టి వారు కేవలం ప్రాపంచిక ప్రయోజనాలనే పొందుతారు. పరలోకంలో వారికి ఏమాత్రం ప్రతిఫలం ఉండదు.

ముస్లింలు ఏఏ దేశాలలో ఉంటున్నారో అక్కడ ఈ సందేశ కార్యం ప్రభావ వంతంగా నిర్వర్తించాలంటే ముందుగా వారు తమలో ఈ మిషనరీ (ఉధ్యమ) ఆలోచనను (missionary thinking) అలవరచుకోవాలి. వారు తమ ముందస్తు పాత ఆలోచనలను మార్చుకోవాలి. వారు పాశ్చాత్త జాతుల (European nations)ను తమ సందేశ గ్రహీతలుగా పరిగణించాలి. వారి విషయంలో ఉన్న విరుద్ధ భావాలను తొలగించుకోవాలి. ఇంకా సకరాత్మక ఆలోచనలను కలిగిఉండాలి. వారిని తమ శతృవులుగా కాకుండా తమ వాస్తవ శ్రేయోభిలాషులు(*నాసిహ్ మరియు అమీన్*)గా భావించాలి. ఇంకా వారు తూర్పు దేశాలలో ఆడే ఆటలు ఈ పశ్చిమ దేశాలలో ఆడకూడదు (అంటే అక్కడ వేసే వేషాలు ఇక్కడ వేయకూడదు అని అర్థం). అలాగే

సమాజం నుండి తీసుకునేవారిగానే కాకుండా సమాజానికి ఇచ్చేవారిగా కూడా ఉండాలి. వారు అక్కడ సందేశ దాతగా, ఒక పరిశ్రమగా ఉండాలే తప్ప డబ్బు సంపాదించే ఒక జంతువుగా ఉండకూడదు. ఒకవేళ వారు తమ ఈ వలసపోవటాన్ని ఇస్లామీకరణ చేసుకున్నట్లైతే, ఏవిధంగానైతే ఆనాటి ప్రవక్త శిష్యులు వలస పోవటం ద్వారా తమ ప్రతిఫలాన్ని సంపూర్ణంగా పొందారో, అదేవిధంగా వీరు కూడా తమ ప్రతిఫలాన్ని సంపూర్ణంగా పొందగలరు.

## 28. సరిక్రొత్త సందేశ అవకాశం

చారిత్రకంగా చూస్తే ఇస్లాం అనేది క్రీ.శ 610లో ఉద్భవించింది. అప్పుడు ఇది ప్రపంచం దృష్టిలో కేవలం సాధారణమైన ఒక మతం మాత్రమే కాదు సరికదా, సిద్ధాంతపరమైన ఒక విప్లవాత్మక వాస్తవం కూడా. కాని దైవసంకల్పం వలన కావచ్చు ఖురాన్‌లో ఉన్న సత్యాలు ఇరవైవ శతాబ్దం వరకు కూడా రహస్యంగానే ఉండిపోయింది. ఈ ఇస్లామీ ఉధ్యమ మొదటి విడతలో సరిక్రొత్త సందేశ విధానాల ద్వారాలు ఇరవైవో శతాబ్దపు చివరి దినాలలో తారా స్థాయికి చేరుకున్నాయి. ఈనాటికి కూడా ఇస్లామియ సైద్ధాంతిక సంస్కరణ అనేది వాస్తవ రూపం దాల్చింది.

వాస్తవం ఏమిటంటే, గతంలో ప్రజలు మూఢనమ్మకాల కారణంగా ఆలోచించటం అనేది చేసేవారు కాదు. అందుకే వారు అనేకమైన ప్రకృతి విరుద్ధమైన, కృత్రిమ సిద్ధాంతాలను ఆకళింపు చేసుకున్నారు. ఒకవ్యక్తి తనలో ఏ కృత్రిమ సిద్ధాంతాలను అభివృద్ధి పరచుకున్నాడో, అవి ఇస్లామీ సిద్ధాంతాల

సంస్కరణను అర్ధం చేసుకోవటానికి పనికిరావు. ఈ ఆధునిక శాస్త్రీయత ఉనికిలో రాక పూర్వం ఏ రోజులైతే గడిచాయో, అవన్నీ కూడా ఈ పద్ధతిలోనే గడిచాయి. అయితే ఇప్పుడు ఏ ప్రకృతి రహస్యాలైతే వెలుగులోనికి వచ్చాయో అప్పుడు మొదటి సారిగా ఒక సరిక్రొత్త కార్యాచరణ విధానం వెలుగు చూసింది. దానినే 'శాస్త్రీయ కార్యాచరణ విధానం' అని అంటున్నాం. దీని ద్వారా ఒక వ్యక్తి ఇస్లాం ధృక్పథాన్ని సంపూర్ణంగా ఇతరులకు అందించవచ్చు.

ఈ సంఘటన అతి ముఖ్యమైన ప్రాముఖ్యతగల పనికివచ్చే మార్పును కలిగిఉంది. ఇస్లాం శాస్త్రీయమైన ప్రాకృతి ధర్మం. గతంలో మనిషి యొక్క ఆలోచనలు ప్రకృతి స్రవంతితో విబేధించేవి. అతడు మూఢనమ్మకాలకు తల వంచేవాడు. అందుకే ప్రజలు ఇస్లాం ధర్మాన్ని అర్ధం చేసుకోవటం చాలా కష్టమయ్యేది. ఇప్పుడు విజ్ఞానానికి అడ్డువచ్చే అటువంటి మూఢ నమ్మకాలన్నీ తొలగించబడ్డాయి. ఇదంతా ఆధునిక విజ్ఞానశాస్త్రం స్వతహాగా తన సిద్ధాంతం ఆధారంగా చేసింది. అయితే ఇది ఇస్లాం ధర్మానికి ఎంతో ఉపయోగకరమైనది. దీని ద్వారా ఇస్లాం సందేశాన్ని మనం ప్రజలకు ఈ ప్రకృతి భాషలో అందించగలం. అలాగే ప్రజలు కూడా చాలా సునాయానంగా ఈ ఇస్లాం ధర్మాన్ని అర్ధం చేసుకోగలరు.

## 29. సత్యాన్ని కప్పిపుచ్చుటం

ఖురాన్ గ్రంధంలో వివరించబడిన విషయం ఏమిటంటే, శర్వేస్వరుడైన అల్లాహ్ యూదల నుండి ఒక ప్రమాణాన్ని తీసుకున్నాడు. ఆ ప్రమాణం

ప్రకారం వారు దైవ సందేశాన్ని ప్రజలందరికీ అందించాలి. దానిని మరుగు పరచకూడదు. (3:187)

యూదులకు ఇచ్చిన ఈ ఆజ్ఞను బట్టి మనకు తెలుస్తున్న విషయం ఏమిటంటే, ఈ ఆజ్ఞ యూదులు తమలో తాము సంస్కరించుకోవటాని మాత్రం కాదుగాని, ఏ సందేశమైతే వారు తమ ప్రవక్తల ద్వారా అందుకున్నారో ఆ సందేశాన్ని యూదులు కాని వారికి అందించాలని. ఇది ఋషీశ్వరుడైన ముహమ్మద్(స) వారి అనుచరులకు ఇచ్చినటువంటి ఆజ్ఞవంటిదే. (షుహదా అలన్నాస్) (మానవులందరికీ సత్య సాక్షులు అని). ఈ సందేశ బాధ్యతను బట్టి యూదులు ''ఎన్నుకోబడిన ప్రజలు'' అనే ఒక ప్రత్యేకమైన బిరుదును దేవుని తరుపు నుండి పొందారు.

ఈ విషయం బైబిల్ యషయా గ్రంథం 43:10లో ఈ విధంగా చెప్పటం జరిగింది. ''మీరు నా సాక్షులు'' అని.

ఇదే విషయం యూదుల ఎన్‌సైక్లోపీడియాలో ఈ క్రింది పద్ధతిలో చెప్పటం జరిగింది. ''ఇస్రాయేలియుల(యూదుల)పై దేవుని ఏకత్వాన్ని ప్రజలందరికీ పరంపరగా అందించే బాధ్యత మోపటం జరిగింది''.

మానవ జాతి అంతటికీ సాక్ష్యం ఇచ్చే ఇదే బాధ్యతను ఇప్పుడు అంతిమ సందేశహరుని అనుచరగణానికి ఇవ్వటం జరిగింది. ఖురాన్ గ్రంథలో చెప్పబడిన వాక్యంలో 'సందేశాన్ని మరుగు పరచకండి' అనే విషయం

యూదులలో యూదులకు సందేశాన్ని మరుగు పరచే విషయంలో కాదు. యూదేతరులకు సందేశాన్ని అందించకుండా మరుగు పరచకండి అనే విషయం చెప్పబడింది. ఖచ్చితంగా ఇదే సూత్రం ప్రవక్త ముహమ్మద్(స) వారి అనుచరులైన ముస్లింలకు కూడా వర్తిస్తుంది. ఒకవేళ ప్రవక్తవారి అనుచరులైన ముస్లింలు ఖురాన్ గ్రంధాన్ని తమలో తాము చదువుకుంటూ, కేవలం ముస్లింలకు మాత్రమే బోధించుకుంటూ, ముస్లిమేతరులకు ఈ దైవ సందేశాన్ని గనుక అందించకపోతే, అప్పుడు వీరు కూడా సత్యాన్ని దాచినవారి జాబితాలోనికే వస్తారు. ఈ విధంగా సత్యాన్ని మరుగుపరచటం వల్ల ఏవిధంగానైతే యూదులు దేవుని దృష్టి నుండి తమ స్థానాన్ని కోల్పోయారో, అదేవిధంగా ఈ ముస్లిం సమాజం కూడా అల్లాహ్ దృష్టినుండి తన స్థానాన్ని కోల్పోతుంది.

## 30. ప్రార్ధనలు

01. ఓ మా ప్రభూ! మాకు ఇహలోకంలోనూ, పరలోకంలోనూ మంచిని ప్రసాదించు. మరియు మమ్మల్ని నరక శిక్షల నుండి రక్షించు.

02. ఓ మా దేవా! మేము మా ఆత్మలకు అన్యాయం చేసుకున్నాము. నీవే గనుక మమ్మల్ని క్షమించకపోతే, మమ్మల్ని కరుణించకపోతే, మేము నష్టపోయేవారిలో చేరిపోతాము.

03. నా దేవా! నన్నూ మరియు నా తల్లిదండ్రులను అలాగే నా ఇంటిలో

ప్రవేశించే ప్రతి సత్య విశ్వాసిని క్షమించు, విశ్వసించిన ప్రతి స్త్రీని, ప్రతి పురుషుణ్ణీ క్షమించు. అలాగే అన్యాయపరులను సశింపజేయ్.

04. ఓ దేవా! మాకు నీవు మార్గం చూపిన తరువాత మా హృదయాలను అపమార్గం పట్టించకు. నీ వద్ద ఉన్న కరుణను మాకు ప్రసాదించు. ఎందుకంటే, నీవు అత్యంత గొప్ప దాతవు.

05. మా ప్రభువా! మావల్ల ఏదైనా తప్పు జరిగినా లేక మేము ఏదైనా మరచిపోయినా ఆ విషయంలో మమ్మల్ని పట్టబోకు. మా ప్రభువా! మాకు పూర్వం వారిపై మోపిన భారాన్ని మాపై మోపకు. మా ప్రభువా! మేము మోయలేని భారాన్ని మాపై పెట్టకు. మమ్మల్ని క్షమించు, మన్నించు. మాపై నీ కరుణను చూపించు. నీవే మా ప్రభువు మరియు మా ఉపాధి ప్రధాతవు. సత్య తిరస్కారులకు వ్యతిరేకంగా మాకు సహాయపడు.

06. ఓ నా దేవా! ఏ అనుగ్రహాలనైతే నీవు నాకు, నా తల్లిదండ్రులకు ప్రసాదించావో, దానికి నేను నీకు కృతజ్ఞతలు తెలిపేలా నాకు సహాయపడు. ఇంకా నేను నీ ప్రసన్నతను పొందటానికి మంచి పనులు చేసే సద్బుద్ధిని ప్రసాదించు. నాకు మంచి సంతానాన్ని ప్రసాదించు. నేను నిజంగానే నీవైపునకు మరలుతున్నాను. ఇంకా నీకే విధేయతను చూపిస్తున్నాను.

07. ఓ అల్లాహ్! నేను నీ శరణు కోరుకుంటున్నాను ఆందోళన, ఆవేదనల నుండి. బలహీనత, బద్ధకం నుండి. పిరికితనం, పిసినారితనం నుండి. ఇంకా


నేను శరణు వేడుకుంటున్నాను అప్పుల బాధ నుండి మరియు ఇతరుల బలాత్కారం నుండి రక్షించమని.

08. ఓ అల్లాహ్! నేను నీతో శరణు వేడుకుంటున్నాను వినమ్రత లేని హృదయం వద్దని. సంతృప్తి లేని ఆత్మ వద్దని. ఎవరికీ పనికిరాని జ్ఞానం వద్దని. అలాగే సమాధానం లేని ప్రార్థన వద్దని.

**సమాప్తం!**

# సులభతరం చేయబడిన సందేశకార్యం

అనే ఈ చిరు పుస్తకం సందేశ కార్యాన్ని సునాయాసంగా అర్ధం చేసుకోవటానికి తయారుచేయబడిన ఒక సంక్షిప్త పరిచయ జేబు పత్రం.



ముఖ్యంగా సందేశ కార్యాన్ని ఏవిధంగా చేయాలి, దాని బాధ్యతలు, ఫలితాలు ఏమైఉన్నాయి, ప్రధానంగా భారతదేశంలో ఈ కార్యంపై ప్రత్యేకమైన శ్రద్ధ అనే విషయాలు చర్చించబడ్డాయి.

Religion / Islam Guide / Handbooks

ISBN 978-93-5179-080-8

9 789351 790808

Goodword

goodwordbooks.com

# MAULANA WAHIDUDDIN KHAN

## English Books Free Download

## CPS INTERNATIONAL

Presenting Islam Relevant to the Modern Age

WEBSITE: WWW.CPSGLOBAL.ORG

CONTACT US AT: INFO@GLOBAL.ORG

## DISCOVER GOD

By Contemplating on His Creation

NAME OF BOOK

1. DISCOVERING GOD
2. REALIZATION OF GOD
3. ATTRIBUTES OF GOD
4. MAN AND GOD
5. REMEMBERANCE OF GOD
6. IN SEARCH OF GOD
7. GOD-ORIENTED LIFE
8. THE CONCEPT OF GOD
9. THE WAY TO FIND GOD

## RELIGION AND SCIENCE

Rational Interpretation of Religion

NAME OF BOOK

1. GOD ARISES
2. RELIGION AND SCIENCE
3. ISLAM: THE VOICE OF HUMAN NATURE
4. ISLAM AS IT IS
5. THE VISION OF ISLAM
6. DISCOVER ISLAM

## SEARCH FOR TRUTH

Creation Plan of God

NAME OF BOOK

1. THE PURPOSE OF CREATION
2. REFLECTIONS OF LIFE AND DEATH
3. THE FINAL JOURNEY
4. LIFE, DEATH AND BEYOND
5. SEARCH FOR TRUTH
6. MAN KNOW THYSELF
7. THE REALITY OF LIFE
8. THE PURPOSE OF LIFE
9. THE CREATION PLAN OF GOD
10. GOD AND LIFE HEREAFTER

## ISLAMIC SPIRITUALITY

Developing a Paradisiacal Personality

NAME OF BOOK

1. TAZKIYAH: PURIFICATION OF THE SOUL
2. LEADING A SPIRITUAL LIFE
3. SPIRITUALITY IN ISLAM

## WISDOM OF LIFE

Living in Hope and Positivity

NAME OF BOOK

1. LIVING IN HOPE: OPPORTUNITIES AMIDST PROBLEMS
2. THE SECRET OF SUCCESS
3. THE MORAL VISION

## THE QURAN

God's Preserved Guidebook for Man

NAME OF BOOK

1. THE QURAN TRANSLATION (IN 30 LNG)
2. QURAN COMMENTARY
3. DISCOVERING THE QURAN
4. THE QURAN: AN ABIDING WONDER
5. THE QURAN FOR ALL HUMANITY
6. QURANIC WISDOM
7. QURAN POCKET GUIDE
8. THE GOOD LIFE
9. A TREASURY OF THE QURAN

## APPLICATION OF PROPHETIC MODEL

Guidance for All Mankind

NAME OF BOOK

1. 100 PRINCIPLES FOR PURPOSEFUL LIVING
2. MUHAMMAD: A PROPHET FOR ALL HUMANITY
3. THE PROPHET MUHAMMAD: A SIMPLE GUIDE TO HIS LIFE
4. AN ISLAMIC TREASURY OF VIRTUES
5. MUHAMMED: THE IDEAL CHARACTER
6. WORDS OFTHE PROPHET MUHAMMAD
7. THE PROPHET MUHAMMAD POCKET GUIDE

## REDISCOVER ISLAM

Differentiate between Islam and Muslims

NAME OF BOOK

1. ISLAM REDISCOVERED
2. WHAT IS ISLAM?
3. A SIMPLE INTRODUCTION TO ISLAM
4. INTRODUCING ISLAM
5. PRINCIPLES OF ISLAM
6. THE TEACHINGS OF ISLAM
7. ISLAM AND SULTAN
8. THE MAN ISLAM BUILDS
9. SPIRIT OF RAMADAN
10. RAMADAN: A MONTH OF PURIFICATION

## ISLAM AND THE MODERN AGE

Interpretation of Islam in Contemporary Style

NAME OF BOOK

1. THE ROLE OF ULAMA INTHE MODERN AGE
2. ISLAM: THE CREATOR OF THE MODERN AGE
3. THE SEEKER'S GUIDE
4. SIMPLE WISDOM
5. ISLAM AND THE MODERN MAN
6. ISLAM IN HISTORY
7. THE REVOLUTIONARY ROLE OF ISLAM
8. ISLAM STANDS THE TEST OF HISTORY
9. THE SHARIAH AND ITS APPLICATION

## TRUE FACE OF ISLAM

Religion of Peace

NAME OF BOOK

1. THE CONCEPT OF JIHAD IN ISLAM
2. THE POLITICAL INTERPRETATION OF ISLAM
3. THE TRUE JIHAD
4. ISLAM AND HUMAN WELFARE
5. TABLIGH MOVEMENT
6. ISLAM POCKET GUIDE
7. ISLAMIC FUNDAMENTALISM

## WOMEN IN ISLAM

Builders of Humanity

NAME OF BOOK

1. WOMAN BETWEEN ISLAM AND WESTERN SOCIETY
2. WOMAN IN ISLAMIC SHARIAH
3. THE SECRET OF A SUCCESSFUL FAMILY LIFE
4. POLYGAMY AND ISLAM
5. CONCERNING DIVORCE
6. HIJAB IN ISLAM

## PEACE IN ISLAM

Peace for the Sake of Peace

NAME OF BOOK

1. THE IDEOLOGY OF PEACE
2. ISLAM AND PEACE
3. ISLAM AND WORLD PEACE
4. THE DAWN OVER KASHMIR
5. PEACE IN KASHMIR
6. HOW TO ESTABLISH PEACE IN THE HOLY LAND
7. THE AGE OF PEACE
8. NON-VIOLENCE AND ISLAM
9. MANIFESTO OF PEACE

## INTERFAITH DIALOGUE

For Mutual Learning and Peace-Building

NAME OF BOOK

1. NON-VIOLENCE AND PEACE-BUILDING IN ISLAM
2. MANIFESTO OF PEACE
3. UNIFORM CIVIL CODE

## THE ALARM OF DOOMSDAY

The Beginning of the End of Human History

NAME OF BOOK

1. INTERPRETATION OF HUMAN HISTORY
2. PARADISE: THE FINAL PHASE OF THE HUMAN CIVILIZATION
3. GLOBAL WARMING: THE DIVINE WARNING OF DOOMSDAY

## CALL TO GOD

Conveying the Divine Message to All

NAME OF BOOK

1. THE CALL OF THE QURAN
2. RE-PLANNING OF THE ISLAMIC MISSION IN MODERN TIMES
3. THE PROPHETIC ROLE OF NOAH
4. DAWAH MADE SIMPLE
5. DAWAH: THE MISSION OF THE MUSLIM UMMAH
6. CALLING PEOPLE TO GOD
7. ISLAMIC ACTIVISM
8. THE GARDEN OF PARADISE
9. THE ROAD TO PARADISE

## ISLAM

God-Centered Religion

NAME OF BOOK

1. DOES GOD EXIST?
2. THE DISCOVERY OF GOD
3. MAN DOES NOT STAND ALONE
4. MAN AND GOD
5. DOES THE WORLD OF THE HEREAFTER EXIST?
6. THE DESTINATION OF MAN
7. THE IDEOLOGY OF LIFE
8. THE CREATION PLAN OF GOD

## ISLAM

God-Centered Religion

NAME OF BOOK

1. GOD-ORIENTED LIFE
2. THE IDEOLOGY OF PEACE
3. THE ROOT CAUSE OF TERRORISM AND ITS SOLUTION
4. PEACE IN ISLAM
5. PEACE IN THE QURAN
6. THE IDEOLOGY OF SPIRITUALITY
7. TAZKIYAH: PURIFICATION OF THE SOUL
8. KASHMIR: AN INTRODUCTION TO PARADISE

## ISLAM

God-Centered Religion

NAME OF BOOK

1. GLOBAL WARMING OR DIVINE WARNING
2. THE CRISIS OF MUSLIMS
3. ABOUT THE QURAN
4. ABOUT THE HADITH
5. THE SPIRIT OF SALAT
6. RAMADAN: THE MONTH OF FASTING
7. ZAKAT: THE PRESCRIBED CHARITY
8. HAJJ: THE PILGRIMAGE TO MAKKAH

## LIST OF ENGLISH LEAFLETS

1. About the Hadith
2. About the Quran
3. Does God Exist?
4. Does the World of the Hereafter Exist?
5. Global Warming or Divine Warning
6. God-Oriented Life
7. Hajj: The Pilgrimage to Makkah
8. Kashmir: An Introduction to Paradise
9. Man and God
10. Man Does Not Stand Alone
11. Peace in Islam
12. Peace in the Quran
13. Ramadan: The Month of Fasting
14. Tazkiyah: Purification of the Soul
15. The Creation Plan of God
16. The Crisis of Muslims
17. The Destination of Man
18. The Discovery of God
19. The Ideology of Life
20. The Ideology of Peace
21. The Ideology of Spirituality
22. The Root Cause of Terrorism and Its Solution
23. The Spirit of Salat
24. Zakat: The Prescribed Charity